ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 24, ఆగష్టు 2024 16 పేజీలు



# స్వర్ణకవచా లంకరణలో దర్శనమిచ్చిన రామయ్య

8వ పేజీలో...

# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి

## బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్న నేతలు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికలు వాయిదా పడతాయని భావిస్తున్న తరుణంలో పంచాయతీ ఓటర్ల ముసాయిదా షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం రాజుకుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ మద్దతుదారులతో పాటు వనరుల సమీకరణలో నిమగ్నమై ఉన్నారు.

ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలు, 5389 వార్డులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయతీలు, 4232 వార్డు మెంబర్లకు ఎన్నికలు జరగాల్సి ఉంది. గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌ల పాలన కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను వచ్చే నెల 6వ తేదీన ఓటర్ల జాబితాను ఎంపిడివోలు, పంచాయతీ అధికారులు తయారు చేసి గ్రామ పంచాయతీల్లో ప్రచురించాలని పేర్కొంది. అలాగే వాటిపై 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఎంపిడివోలు, డిపివోలు అభ్యంతరాలను 19వ తేదీలోగా పరిశీలించాలని తెలిపింది. 21వ తేదీన పంచాయతీల వారీగా వార్డులను తయారుచేసి జిల్లా, మండల పరిషత్‌ల్లో పొందుపరుస్తారు. ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలతో జిల్లాలోని అధికార యంత్రాంగం గ్రామ పంచాయతీలు వార్డులు వారీగా ఓటర్లను జాబితాను తయారుచేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. అలాగే ఓటర్ల ఫొటోలతో కూడిన జాబితాను తయారు చేయాలని కూడా పేర్కొన్నారు.



2 లో..




అటు తర్వాత రాజకీయ పార్టీలతో వచ్చే నెల10, 19 తేదిల్లో సమావేశాలను జిల్లా స్థాయిలో నిర్వహించి వారు సలహాలు, సూచనలు తీసుకోవాలని ఎన్నికల కమీషన్ కోరింది. బిసి, కుల గణన జరిగిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ స్థానిక సంస్థలకు ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. డ్రైనేజిలు మురికి కూపంగా మారాయి. రోడ్లపై ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయింది. దీంతో పల్లె ప్రజలు, రోగాల బారీన పడి మంచం పట్టారు. స్థానికంగా ఉన్న ఆస్పత్రులతో పాటు కార్పొరేట్ ఆస్పత్రుల వరకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇతర వైరల్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు



8 లో..

# గజానికో గుంత.. ప్రయాణం సాగేదెలా?



- అదుపు తప్పితే కథ అడ్డమే...!
- గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పుణ్యమా...!
- గ్రావెల్ టిప్పర్లతో పాడైన రోడ్డు
- గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పరిసర గ్రామాల్లో అధ్వాన్నంగా తయారైన రోడ్లు

# హిడ్మా బెటాలియన్‌కు చెందిన ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

## ఒక్కొక్కరి తలపై రూ.8లక్షలు రివార్డు

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్రనేత హిడ్మా బెటాలియన్ నెంబర్ వన్‌కు చెందిన ఇద్దరు నక్సలైట్లు ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన సుక్మా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ముందు లొంగిపోయారు. ఒక్కొక్కరి తలపై రూ.8లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు.



16వ పేజీలో...

# పశుగణనను పకడ్బందీగా చేపట్టాలి

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం,ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లాలో పశుగణనను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు.21వ జాతీయ పశుగణనను పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.



16వ పేజీలో...

# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి

(మొదటి పేజీ తరువాయి..)

గురవుతున్నారు. స్థానికంగా సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పాలన ఉండి ఉంటే ప్రజలు అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు దృష్టికి ప్రజలు సమస్యలను తీసుకెళ్లేగలిగేవారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల స్థానంలో పల్లెలు నడుస్తుడంటంతో పాలన కుంటుపడింది. అధికారుల పర్యవేక్షణ కరువై పల్లెల్లో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారైంది. గత ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బిసి రిజర్వేషన్లను 5ఏళ్ల కాలం నుంచి పదేండ్లకు పెంచింది. ప్రస్తుతం ఎన్నికలు గత రిజర్వేషన్ల ఆధారంగా నిర్వహించే అవకాశం ఉండటంతో మళ్లీ ఆయా సామాజిక వర్గాలే పల్లెల్లో తమ అభ్యర్దులను నిలబెట్టే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణపై ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లు మండల స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు సమావేశాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీల సెక్రటరీలతో మండల స్థాయి అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సంఘం ఎట్టి పరిస్థితుల్లో సాధ్యమైనంత మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో రాజకీయ పార్టీల్లో సైతం ఎన్నికల కోలాహాలం మొదలైంది. జిల్లాలో ప్రధానంగా గత ఆసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగాను, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసి సునామిని సృష్టించింది. బీఆర్ఎస్ జిల్లాలో పూర్తిగా కనుమరుగైపోయింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల పోరులో మళ్లీ పొత్తు అలాగే ఉంటుందా లేక స్థానిక రాజకీయ వాతావరణానికి అనుకూలంగా పొత్తులు ఉంటాయా అనేది స్పష్టం కావాల్సి ఉంది. ఎట్టకేలకు ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో పోటీలో నిలిచే అభ్యర్దులు తమ అనుచరగణంతో సమాలోచన నిర్వహించి పోటీకి సన్నద్దమవుతున్నారు.

# ఆర్వోఆర్ చట్టం ముసాయిదాపై చర్చావేదిక




ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :

జిల్లాలోని సమీకృత కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధ్యక్షతన ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్నలతోకలిసి నూతన ఆర్వోఆర్ చట్టం–2024ముసాయిదాపై శుక్రవారం చర్చా వేదికగా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకరానున్న నూతన ఆర్వోఆర్ –2024చట్టం రూపకల్పనలో ప్రజలు, రైతులు రైతుసంఘాల నాయకులు, సీనియర్ అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలనుంచి అభిప్రాయ సేకరణకోసం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జనగామ ఆర్డీవో కొమురయ్య మాట్లాడుతూ భూముల రికార్డింగ్ అథారిటీ తహసీల్దార్లకు ఇవ్వానలి, అప్పీల్ అధికారాలు ఆర్డీవోలకు, రీ అప్పీల్ అధికారాలు కలెక్టర్‌కు ఇవ్వాలని, ఆపైన సివిల్ కోర్టునూ శ్రయించే విధంగా ఉండాలని సూచించారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని అందరూ స్వాగతించాలన్నారు. ఎంతో వేగంగా, సులభరీతిలో అయ్యేవిధంగా ఈ చట్టాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. తరిగొప్పుల తహసీల్దార్ చారి మాట్లాడుతూ పహాణీలు కచ్చితంగా ప్రింట్‌ఔట్ తీసుకొని పెట్టుకోవాలని, మ్యుటేసన్, సక్సెషన్ కేసులకు ఎలాంటి వసూళ్లు చేయకుండా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం వివిధ రంగాల ప్రజలు, రైతులు సామాజిక కార్యక్తలు తమ అభిప్రాయాలను వేదికలో మాట్లాడుతూ ఆర్వోఆర్ చట్టం ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణ చేయాలని, వివిధ మ్యుటేషన్లలో వేరుగా పడిన భూమిని విభజించాలని, మండలాల వారీగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్లను నియమించాలని సూచించారు. చర్చావేదికలో పాల్గొన్న వారి సందేహాలకు విశ్రాంత తహసీల్దార్ శంకరయ్య, సంబందిత రెవెన్యూ అధికారులు సమాధానాలు తెలియచేశారు. చర్చావేదికలో అన్నిమండలాల తహసీల్దార్లు, ప్రజలు, రైతులు, రైతుసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, సీనియర్‌అధికారులు పాల్గొన్నారు.

# పాడి పశువులు, పెరటికోళ్ల పెంపకంతో అధిక దిగుబడులు

రఘునాథపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త

మహిళా సంఘాల పాడి పశువులు, అరటి కోళ్లపెంపకం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ఏపీఎం సారయ్య అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కంచనపల్లిలోని ప్రియదర్శిని క్లస్టర్ౖ౦తు వేదికలో పాడిపశువు, పెరటికోళ్ల పెంపకంపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ అదనపు ఆదాయం పొందాలంటే జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు సంబంధించిన శిక్షణ ఆర్థిక వనరులను సంఘం ద్వారా ఏర్పాటు చేస్తా మని ఆయన అన్నారు. ప్రభుత్వం సం ఘంలో ఉన్న సభ్యులకు ఉచితంగా రెం డురాల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించింద న్నారు. ప్రమాదంలో ఏసంఘ సభ్యురాలైన మరణించినా ఆ సభ్యురాలు నామినికి రూ.10లక్షలు, సంఘంలో బ్యాక్ స్త్రి నిధి అ ప్పు తీసుకొని ఏ సభ్యురాలు మరణం సంభ వించినా ఆ సభ్యురాలు రెండులక్షల లో ను భీమా వర్తిస్తుందన్నారు. అందుకుగాను ప్రతీ సభ్యురాలు తీసకున్న అప్పులను సద్వి నియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.

# మాట తప్పిన హరీష్‌రావ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రెండులక్షల రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాట తప్పిన హరీష్‌రావు ఇప్పటికైనా బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే హరీష్‌రావు గురువారం జనగామ చౌరస్తాలో జరిగిన ధర్నాలో ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్నమాట ప్రకారం రెండులక్షల రుణమాఫీ చేసి నిరూపించుకుందని, హరీష్‌రావు రాజీనామా చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే తన పార్టీ కార్యకర్తలతో నాయకులతో దొంగతనంగా దొంగరైతు ధర్నా పెట్టారని విమర్శించారు. అసలైన రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తుంటే దొంగధర్నాలు, మాయమాటలతో హరీష్‌రావు పబ్బంగడుపుతున్నారన్నారు. రెండులక్షల రుణమాఫీచేస్తే హరీష్‌రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాటతప్పారని, గుడిలో పాపపరిహారం చేసుకోని బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటప్రకారం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీని మూడు విడతలుగా చేసిందని, దీంతో రైతన్నలు సంబరాలు చేసుకుంటూ పాలాభిషేకాలు కూడా చేశారన్నారు. సాంకేతిక లోపాలు ఉంటే తప్ప రుణమాఫీ అందరు రైతులకు జరిగిందన్నారు. రైతుల మేలుచేయడం కోసమే ప్రత్యేక అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలియచేశారు. సమావేశంలో యర్రమల్ల సుధాకర్, కంచరాములు పాల్గొన్నారు.



# మాట ఇచ్చాం - పంట రుణమాఫీ చేశాం

## -కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి

చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకే అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట రుణమాఫీ చేసి తీరిందని కిసాన్ సెల్ మండల అద్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కడుపుమంటతో రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు చేస్తున్నరన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఆనాడు రైతుల బాధలు కపబడలేదా? అని ప్రశ్నించారు.ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50వేల రూపాయలు అయిన మాఫీ చేయలేదన్నారు.నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు విని ఆగం కావోద్దని అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందించాలన్నారు.

# కోనాపురంలో మెగా వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశానుసారం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ఆధ్వర్యంలో మండల పరిధిలోని కోనాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఐ.ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు.అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధులను వాంతులు విరేచనాలు, జ్వరాలు తదితరుల వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.ఈ వైద్య శిబిరంలో 164 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. క్యాంపు ఇన్చార్జి డాక్టర్ మురళీ, ఎంపీడీవో శ్రీవాణి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్.బి.సరోజ, ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేటలోని ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాజునాయక్, ఇతర వైద్యులు, సిహెచ్‌ఓబి భద్రయ్య, బి.మహేందర్ రెడ్డి, తండ విజయ్ కుమార్, జయరాజు, శ్రీధర్ రాజు, ఎడ్ల నారాయణ రెడ్డి, కాసుల తిరుమలేష్, నర్సింహారావు, రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలి

## -సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ సిఈఓ జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి రామ్‌రెడ్డి అన్నారు.మండలంలోని నాచినపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరంను పరిశీలించారు.గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు పారిశుద్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.గ్రామంలో గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.పోచమ్మ గుడి వద్ద అయిల్ బాల్స్ వేయించారు.దోమలు రాకుండా దోమల తెరలు వాడాలన్నారు. ఎంపిడిఓ, డాక్టర్ అరుంధతి, ఎంపిఓ శ్రీధర్ రాజ్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పును కప్పిపుచ్చుకోవడానికి మాయమాటలు చెప్తున్న మావోయిస్తులు

### - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, 3 - ప్రభాతవార్త:*

అమాయకురాలైన బండి రాధా అలియాస్ నిల్సోను అతికిరాతకంగా చంపి చర్ల మండలం చెన్నాపురం గ్రామ శివారులో మృతదేహాన్ని రోడ్డుపై పడవేసిన మావోయిస్టు పార్టీ నాయకులు వారి తప్పును కప్పి పుచ్చుకోవడానికి మాయమాటలు చెప్తూ పత్రికా ప్రకటనలు చేయడం వారి క్రూరత్వానికి నిదర్శనంగా కనపడుతుందని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో ఒక విలువైన జీవితాన్ని గడపాలనుకున్న రాధాను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని ఆమె భవిష్యత్తును అందకారంలోకి నెట్టేసి చివరికి జీవితాన్నే లేకుండా చేసిన మావోయిస్టు పార్టీ నాయకులకు మానవత్వమే లేదనేది ఈ విషయం ద్వారా ప్రతీ ఒక్కరికీ అర్థమవుతుందని అన్నారు. దళితురాలైన రాధా అనతికాలంలోనే పట్టుదలతో తమ పార్టీలో నాయకత్వం వహించే స్థాయికి చేరిందని పొగుడుతున్నారు కదా.! అలాంటప్పుడు చంపాల్సిన అవసరం ఏంటని, ఆమెను అతికిరాతకంగా చంపేసి తప్పును కప్పి పుచ్చుకోవడానికి పోలీసులు బాద్యత వహించాలని ప్రకటన విడుదల చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. తమ సొంత పార్టీ చేతిలోనే హత్యకు గురైన రాధాను శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేసి ఆమెను లైంగికంగా వేదిస్తూ కులం పేరుతో దూషించి చిత్రహింసలకు గురి చేశారని ఆమె సోదరుడు కూడా ఆరోపించాడు. ఆమెను చంపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ దారుణంగా చంపి బాధ్యతలు నెరవేర్చామంటున్నారు. అదీగాక తనే మరణ శిక్షను అంగీకరించిందన్నారు. ఆమె అంగీకరిస్తే వీళ్ల చంపేయడమేనా.? చాలా నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా ప్రకటనను విడుదల చేశారని, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయకులైన యువతీ యువకులను పార్టీలోకి చేర్చుకొని వారిచేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని, పీడిత ప్రజల పక్షాన పోరాడుతున్నామని చెపూనతనే వారి బలవంతంగా పార్టీలోకి చేర్చుకొని చిత్రహింసలకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. కేవలం నిషేదిత మావోయిస్టు పార్టీ నాయకులు విలాసవంతమైన జీవితాలను గడపాటినికే అమాయకులైన ఆదివాసీ ప్రజలను బానిసలుగా మార్చుకొని వారిని అభివృద్ధికి దూరం చేస్తూ బవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ప్రజలు, యువత, మహిళలు, మేధావులు, షెడ్యూల్ కులాల , షెడ్యూల్ తెగల ప్రజా సంఘాలు, ఈ అనాగరికమైన హత్యను తీవ్రంగా ఖండించాల్సిన అవసరంఉందని పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి

- ప్రయాణీకుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదగా నడుచుకోవాలి- అన్ని అర్హత పత్రాలు కలిగి ఉండాలి- అవగాహన సదస్సులో డీఎస్పీ

### - 15 మంది ఆటో డ్రైవర్లకు సన్మానం

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*






ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లందరికీ శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీఎస్పీ మాట్లాడుతూ.... ఆటో డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని, జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లందరికీ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలను జారీ చేశారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. మదనయం సేవించి ఆటోలను నడపటం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లందరూ క్రమశిక్షణ కలిగి ఉండి తమ వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఎల్లప్పుడు తమతోనే ఉంచుకొని పోలీసు వారి జరిమానాలకు గురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. డ్రైవర్ సీటు వెనుక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నంబర్‌ను ప్రయాణీకులకు కనిపించే విధంగా ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మంచిపనులు చేస్తున్న 15 మంది ఆటో డ్రైవర్లను గుర్తించి సనర్మానించారు. శాలువ కప్పి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, త్రీటౌన్ ఎస్సై పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రి గుప్త నిధుల కోసం తవ్వకాలు కలకలం...

- తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు
- నింధితుల నుంచి మెటల్ డిటెక్టర్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్

*చంద్రుగొండ, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*



జిల్లాలోని చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామం సమీపంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వెనుక జామాయిల్ తోటలో కొందరు వ్యక్తులు గుపనత నిధుల కోసం 9 అడుగుల గోతిని తీసి తమలపాకులు,



నిమ్మకాయలు, కొబ్బరికాయలు, అరటిపండ్లు, పసుపు, కుంకుమలతో పూజలు చేయడం కలకలం రేపుతోంది. శుక్రవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... గురువారం అర్ధరాత్రి సమయంలో చంద్రుగొండ ఎస్సై జి.స్వప్న, కానిస్టేబుల్ శివకుమార్, హోంగార్డు సురేష్ పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అయ్యన్నపాలెం గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి వారిని విచారించారు. గుప్త నిధుల కోసం పూజలు చేస్తున్నామని తెలపడంతో పోలీసులు పూజలు జరిగిన చోటికి వెళ్లి పరిశీలించారు. అక్కడ 9 అడుగుల గొయ్యి తోడి ఉండటం అక్కడే మరో ఏడుగురు ఉండటాన్ని గమనించి వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద మెటల్ డిటెక్టర్, గొడ్డలి, గడ్డపలుగు, 9 సెల్ఫోన్లు, పూజలకు సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అమాయక రైతులు కొంతమంది గుప్త నిధుల పేరుతో పూజల పేరుతో మోసం చేస్తున్నారని, వీటిని



ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దన్నారు. అలాగే తన ధైర్య సాహసాలతో ఎస్సై స్వప్నను, కానిస్టేబుల్ శివకుమార్, హోంగార్డు సురేష్‌ను ఎస్పీ ఆదేశాల మేరకు వారికి రికార్డును ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రజా సమస్యలపై పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యం



*కారేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి పోరాడటమే కమ్యూనిస్టులు కర్తవ్యమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాజు, మాల్లాయిగూడెం, మాజీ సర్పంచ్ సీపీఎం సీనియర్ నాయకులు కరపటి రాములు 11వ వర్ధంతి సభ వజ్జ రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చీమలపాడు ప్రాంతంలో సీపీఎం పార్టీని నిర్మించడంలో ఏలూరు లక్ష్మనారాయణ నాయకత్వంలో కరపటి రాములు కీలకపాత్ర పోషించారని కొనియాడారు. గిరిజన, గిరిజనేతర పేదలకు భూమి ఉంటేనే వారి కుటుంబాలు గడుస్తాయని పోడు భూములను నరికించి పోలీసు నిర్బందాలను ఎదిరించి పోరాడరని, పోడు భూములపై గిరిజన గిరిజనేతర పేదలకు హక్కు కల్పించడం కోసం సర్పంచ్‌గా నిరంతర సేవలందించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. 2లక్షలు రుణమాఫీ పథకం అనేక షరతులు పెట్టి గిరిజన పేద రైతులకు వర్తింప చేయకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి కే నరేంద్ర మాట్లాడుతూ... నేడు దేశంలో మహిళలకు రక్షణ లేదనడానికి పశ్చిమ బెంగాల్ జూనియనర్ డాక్లర్‌పై హత్యాచారం హత్య మహారాష్ట్రంలో 4సంవత్సరాల పసికందులపై అత్యాచారం వంటి ఘటనలు నిరూపిస్తున్నాయని అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించకుండా జరిగిన సంఘటనలను వక్రీకరించే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబ్దికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 78సంవత్సరాలు గడుస్తున్న గతంలెట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు కారేపల్లి, కామేపల్లి మండలాలకు సాగునీరు అందించలేదని సీతారామ ప్రాజెక్టు చీమలపాడు ప్రాంతం దరిదాపుల్లోకి వచ్చి వేరే ప్రాంతాలకు తరలించుకొని పోవడానికి నేడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పాలకులు ప్రయత్నిస్తున్నారని కేవలం రూ. 5వేల కోట్లు ఖర్చు పెడితే కారేపల్లి, కామేపల్లి, రఘునాథపాలెం మండలాలకు సాగునీరు అందించవచ్చని గిరిజన రైతులను కాపాడి వ్యవసాయాన్ని సుర్థిరం చేయవచ్చని, ఎన్నికల సమయంలో సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీరు రైతు కార్మిక సమస్యలపై పోరాటమే కరపటి రాములుకి ఇచ్చే నిజమైన నివాళి అని అందుకు పార్టీ కార్యకర్తలు ప్రజలు కరపటి రాములు ఆశయ బాటలో ముందుకు సాగాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. స్థూపం వద్ద జెండాను దుగ్గి కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సురబాక ధనమ్మ, మాజీ సర్పంచ్ కరపటి రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య, కరపటి లక్ష్మయ్య, బచ్చల వెంకన్న, ఈసం వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్, ధరావత్ రవి, అంగడి వెంకన్న, బానోతు లాలు, భూక్యా చంద్యా, భూక్యా శ్రీను, కరపటి రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎట్టకేలకు విద్యార్ధులకు అందుబాటులో మధ్యాహ్న భోజనం

## వార్త ప్రభావం....

*కారేపల్లి, ఆగష్టె 23, ప్రభాతవార్త :*

విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 15రోజులుగా విద్యార్ధులకు మధ్యాహ్నం భోజనం లేకపోవడంతో ఇండ్ల దగ్గర నుండి అన్నం బాక్సులు తీసుకొస్తున్న విషయాన్ని ఇటీవల వర్తా పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన మండల విద్యాశాఖాధికారి జయరాజ్ చర్చ తీసుకోవడంతో శుక్రవారం పాఠశాలలో ఎట్టకేలకు విద్యార్ధులకు 15రోజులుగా మధ్యాహ్న భోజనం బంద్ అనే శీర్షికతో ఈ నెల 21వ తేదీన వచ్చిన కథనానికి సంబంధించి మండల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. దీని కనుగుణంగా ఎంపీడీవో పంచాయితీ కార్యదర్శి ఏపీఎం సహకారంతో పాఠశాలలో మధ్యాహ్నం వండి పెట్టించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో గత కొన్ని రోజులుగా విద్యార్ధులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోయాయని యధావిధిగానే విద్యార్ధులకు మధ్యాహ్న భోజనం కొనసాగుతుందని ఎంఈవో జయరాజు తెలిపారు.




## ఉపాధ్యాయుల వినతులపై ప్రాతినిధ్యం :టీపీటీఎఫ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలలో నష్టపోయిన వివిధ కేటగిరిల ఉపాధ్యాయుల వినతులపై సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, జిల్లా కార్యదర్శి బానోత్ బాబు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారిలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ .. పరస్పర బదిలీలను చేస్తామని, ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చినట్లు, వెబ్ ఆప్షన్లు చేయబడకుండానే బాలికల పాఠశాలలు కేటాయించబడిన లెఫ్ట్ ఆప్షన్లు చేయబడకుండానే బాలికల పాఠశాలలు కేటాయించబడిన లెఫ్ట్ ఓవర్ 50 సంవత్సరాలలోపు పురుష తెలుగు, హిందీ గ్రేడ్ 2 ఉపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్యను బట్టి సీనియార్టీని బట్టి ఖాళీలు గల పాఠశాలలను కేటాయించుటకు సమ్మతించినారని, ఆప్షన్ల ప్రకారం పాఠశాలలు కేటాయించబడని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల వెబ్ ఆప్షన్లను పరిశీలించి తగు న్యాయం చేస్తామని, బాలికల పాఠశాలలో పనిచేస్తూ 50 సంవత్సరాల లోపు వయస్సు గల పాఠశాల సహాయకులకు జరిగిన నష్టానికి తగు న్యాయం చేస్తామని ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రైతులను ఇబ్బంది పెడుతున్న బ్యాంకు అధికారులు

**-రుణమాఫీల కోసం పనులు మానుకోని రైతుల పడిగాపులు**

**-ఏపీఎస్పీ నాయకుల ఆరోపణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రైతు రుణమాఫీల కోసం దుమ్ము గూడెం మండలంలోని పలు బ్యాంకు అధికారులు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి ఆరోపించారు. దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఏవీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వారు మాట్లాడారు. మండలంలోని రైతులు పనులు మానుకుని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతు రుణమాఫీ పనులు జరగడం లేదని, నర్సాపురం గ్రామంలో ఉన్న ఒక బ్యాంకు మేనేజర్ ఆదివాసీ రైతులపై హీనంగా మాట్లాడుతూ .. రైతుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని వారు దుయ్యబట్టారు. దేవుడు వరం ఇచ్చినా పూజారి అడ్డుకున్న చందంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణాలు ప్రకటించిన మండలంలో బ్యాంకు అధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రేపు, మాపు అంటూ బ్యాంకుల చుట్టూ తిప్పించుకుంటున్నారని వారు ఆరోపించారు. రుణమాఫీకు అర్హులైన రైతులందరికి రుణాలు మాఫీ చేసి కొత్తరుణాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కూరం బొర్రయ్య, కారం గోపాల్‌రావు, కల్లూరి రామచిట్టి, కొమరం రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి – ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ, పోస్టర్ మేకింగ్, తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఇస్రో శాస్త్రవేత్తలు అద్భుతమైన ప్రయోగం చేసి విజయవంతం అయ్యారని, చంద్రాయన్ 3 దేశానికి గర్వకారణమని, వారు చేసిన ప్రయోగాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని ఆయన తెలిపారు. ఫిజిక్స్ ఉపాధ్యాయుల సహకారంతో ఉపాధ్యాయులు చుక్క శ్రీనివాసరావు, రామారావు, చిలకమర్రి శ్రీనివాస్ సహకారంతో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసులచే అవగాహన

ఇనుగుర్తి,ఆగష్టు 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూరల్ సిఐ సర్వయ్య, స్థానిక ఎస్సై మురళీధర్‌రాజు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సైబర్‌క్రైం, నేరాలపై,బాల్య వివాహాలపై,మత్తు పదార్థాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపారాణి, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దంతాలపల్లి,ఆగష్టు 23,ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపిడిఓ వివేక్ అన్నారు. శుక్రవారం పిహెచ్‌సి డా.చైతన్య ఆధ్వర్యంలో మండలంలోని వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 114మంది స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి,జ్వర బాధితుల రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ అప్సర్‌పాషా, హెల్తుసూపర్‌వైజర్ శ్రీనివాసులు,ఎఎన్ఎం సుభద్ర, అనూష, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి

చిన్నగూడూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించి డెంగ్యూ, రాపిడ్ కిట్స్ గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లు ప్రతిరోజు ఇంటింటి సర్వే చేయాలని,ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి జ్వరానికి సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలన్నారు. పంచాయతీరాజ్, ఐసిడిఎస్, వసతిగృహాల ఇంచార్జులతో సమన్వయం చేసుకుంటూ జ్వర బాధితులకు అన్నిరకాల పరీక్షలు చేసి మందులు అందజేయాలన్నారు. ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పనిచేయాలని, ప్రతి గ్రామంలో పారిశుధ్యం పనులు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుదర్శన్, వనాకర్‌రెడ్డి, రాధాకుమారి, స్టాఫ్‌నర్సు మాధవి, ఫార్మసిస్ట్ బాబూరావు, ఎల్‌టి బిచ్చనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాఫీ రైతులకు వెంటనే రుణాలు చెల్లించాలి

నర్సింహులపేట,ఆగష్టు 23,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో మాఫీ రైతులకు వెంటనే రుణాలు చెల్లించాలని సిపిఎం,కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రుణమాఫీ ఐన రైతులకు తిరిగి రుణం ఇవ్వాలంటే బ్యాంక్ అధికారులు జాప్యం వహిస్తున్నారన్నారు. 3వ విడుత రుణమాఫీ జాబితాలో పేరు వచ్చినాకూడ బ్యాంక్‌వారు రాలేదని తిప్పుకుంటున్నారని ఆరోపించారు. టోకెన్ల పేరుతో రైతులను తిప్పుకుంటున్నారన్నారు. బ్యాంక్‌లో దళారి వ్యవస్థను ఏర్పాటుచేసుకుని కాసులిచ్చిన వారికే రుణమాఫీ,తిరిగి చెల్లింపులు చేస్తున్నారన్నారు. ఇప్పటికైన బ్యాంక్ వారు వెంటవెంటనే రైతులకు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తే రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్,కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి మందుల యాకుబ్ నాయకులు యాకన్న,సురేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన

నెల్లికుదురు,ఆగష్టు 23, ప్రభాతవార్త



ఉపాధ్యాయ సంఘం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, సంఘ నిర్మాణ బలోపేతానికి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శన చేసినట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత,జిల్లా ఉపాధ్యక్షులు బి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కెజిబివి ఉపాధ్యాయుల బదిలీలను స్వాగతిస్తున్నామన్నారు .గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలతో సమానంగా కెజిబివి అధ్యాపకులకు వర్తింపచేయాలన్నారు. బోధన,బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై యాకయ్య,ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, కార్యదర్శి మధుసూదన్,సలీం,జిల్లా కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, నవీన్,ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటా : మాజీ మంత్రి రెడ్యానాయక్

నర్సింహులపేట, ఆగష్టు 23, ప్రభాతవార్త



బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని మాజీ మంత్రి రెడ్యానాక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వంతడుపల మాజీ సర్పంచ్ సుదీర్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందటంతో వారి కుటుంబాన్ని ,పెద్దనాగారం పార్టీ యూత్ నాయకులు లింగమల్లు ఇటీవల రొడ్డు ప్రమాధంలో గాయపడగా పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ... నియోజకవర్గంలో పార్టీ అధికారంలో ఉన్నా,లేకపోయినా తాము కార్యకర్తలకు ఏలాంటి కష్టం వచ్చిన ముందుంటామని భరోసా ఇచ్చారు. పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, వీరస్వామి, సీతారాం నాయక్, వంశీ, దుర్గయ్య,కొంరెల్లి,విక్రమ్,గంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

మరిపెడ,ఆగష్టు23,ప్రభాతవార్త

ఈ నెల 27,28లో సిద్దిపేటలో జరిగే యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పి.వీరబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట సభలో రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు, భవిష్యత్తులో వాటి పరిష్కారానికి నిర్వహించబోయే కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న హత్యాచారాల నియంత్రణకు విద్యార్థి నాయకులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, మెస్, కాస్మొటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. నాయకులు కరిష్మా, నందిని, ఉమ, శ్రావణి, ప్రియాంక, స్వాతి, శ్రీకాంత్, జస్వంత్, నాగేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ న్యాయవాదుల రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేద్దాం

## - బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

కొత్తగూడెం లీగల్, (ప్రభాతవార్త):

హైదరాబాద్‌లో ఈ నెల 25వ తేదీన జరిగే ఓబీసీ న్యాయవాదుల తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని, వెనుకబడిన తరగతుల ఉద్యమంలో బీసీ న్యాయవాదులు ముందుండాలని కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. కోర్టు ఆవరణలో ఉదయం ఓబీసీ ఐఎల్‌పీఏ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని సంవత్సరాలు గడిచినా మండల కమిషన్ నివేదిక సమర్పించి



40 ఏళ్లు దాటినా వెనుకబడిన తరగతుల బీసీలకు న్యాయం జరగకపోగా అన్యాయం జరుగుతూనే ఉందని, ఓబీసీ సమస్యలపై ఓబీసీ న్యాయవాదుల సెన్సిటైజ్ చేసి ఓబీసీ ఉద్యమంలో విశాల బహుజన ఉద్యమంలో భాగస్వాములు చేయడానికి ఐఎల్‌పీఏ ఓబీసీ న్యాయవాదుల తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సును ఆదివారం జరగనుందన్నారు. మసబ్‌ట్యాంక్ ఆడిటోరియంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు మొత్తం 5 సెషన్‌లుగా నిర్వహిస్తుందని, ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రులు పొన్నం ప్రభాకర్, విశిష్ట అతిథులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నంద, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఇతర అధికారులు పాల్గొంటారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగు ఉపేందర్, గోపీకృష్ణ, విజయభాస్కర్‌రెడ్డి, పెనరమిల్లి, నాగేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరీ దూలిపాల రవి, నరసింహారాజు, నరసింహాచారి, సంజీవరావు, లక్కినేని వెంకటదుర్గారావు, టి.నరేంద్రబాబు, సంకు బావన అనుదీప్, ఉప్పుశెట్టి సునీల్, దొడ్డ సమంత్, వల్లకొండ హరి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రాష్ట్రీయ బాల పురస్కార్ ఎంపికలకు ఆహ్వానం

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు23 - (ప్రభాతవార్త):

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ల ఎంపికకు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి విజేత తెలిపారు. విద్యా, ఆరోగ్యం, పోషణ, బాలల రక్షణ, సామాజిక సేవలను అందించిన బాలబాలికలు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈనెల 31లోగా సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలు, దరఖాస్తుల సమర్పణకు అవార్డ్స్.గౌ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

## రైతురుణమాఫీ సమస్యలను పరిష్కరిస్తాం: కలెక్టర్

ఆగస్టు23 - (ప్రభాతవార్త):

రైతు రుణమాఫీ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. జిల్లాలో వివిధ కారణాలతో రుణమాఫీ జమకాని రైతుల నుంచి ఇప్పటి వరకు 5893 దరఖాస్తులను స్వీకరించామని 4230 దరఖాస్తులను అప్‌డేట్ చేశామన్నారు. శుక్రవారం 1663 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈనెల 30వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

## విద్యార్థులు చంద్రమండలానికి వెళ్లే శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటాచారి



చండ్రుగొండ, ఆగస్టు 23 - (ప్రభాతవార్త):

విద్యార్థులు కష్టపడి చదివి చంద్రమండలానికి వెళ్లే శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. చండ్రుగొండ జెడ్పీ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సంబురాల సభలో గురువారం మాట్లాడారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేందుకు పలు పాఠశాలల్లో కేంద్ర, ప్రభుత్వం అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేసిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఒక శాస్త్రవేత్తలా ఎదిగితే మీరే చంద్రమండలానికి వెళ్లవచ్చన్నారు. ప్రయోగశాలలో కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సభలో సైన్స్ జిల్లా అధికారి చలపతిరాజు, ఎంఈవో సత్యనారాయణ, చండ్రుగొండ, ఎర్రగుంట పాఠశాలల హెచ్ఎంలు వాజీద్, ఆనంద్‌కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు రాజేశ్వరి, కైసర్, శంకర్, మహదేవ్‌లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి సస్పెండ్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు23 - (ప్రభాతవార్త):

బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులు సస్పెండ్ చేశారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన ఓ ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అతడిని విధుల నుంచి సస్పెండ్ చేశామని, ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నాడన్నారు. సంఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని సింగరేణి జీఎం (ఎడ్యుకేషన్) బి.నికోలస్ తెలిపారు. ఆరోపణలు రుజువైతే తీవ్రచర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రులు, బిడ్డలకు భరోసాను ఇస్తున్నామన్నారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠిన వైఖరితో వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## త్రివేణిలో జాతీయ అంతరిక్ష దినోత్సవం




లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 23 - (ప్రభాతవార్త):

స్థానిక త్రివేణి పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారత అంతరిక్ష సంస్థ ఇస్రో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, క్విజ్, డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, స్పెల్ బీ పోటీలు నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో స్ఫూర్తిని కలుగజేస్తాయని అన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడాపోటీలు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు23 - (ప్రభాతవార్త):

జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని యువ క్రీడాకారులకు పలు క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామారెడ్డి తెలిపారు. ఈనెల 25న ఉదయం 8గంటలకు అండర్-14, 17, 19 విభాగాల్లో ఆర్చరీ పోటీలు, ఓపెన్ కేటగిరిలో అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, లాంగ్‌జంప్ క్రీడాపోటీలో పాల్వంచలోని మినిస్టేడియంలో ఉంటాయని, ఓపెన్ కేటగిరిలో హాకీ పోటీలు కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆర్చరీ శిక్షకుడు టి.కళ్యాన్ 9515 723 780, అథ్లెటిక్స్ కె.మహిధర్ 9440 116 105, హాకీ శిక్షకుడు ప్రేమ్‌కుమార్ 9949 446 551 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.


## కాంట్రాక్టు కార్మికులకు 30 శాతం లాభాలు ప్రకటించాలి



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 23 - (ప్రభాతవార్త):

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 30 శాతం లాభాలు ప్రకటించాలని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు హెడ్డాఫీస్‌లో సీఎండీ బలరాం నాయక్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన కోలిండియాలో అమలవుతున్న హైపవర్ కమిటీ వేతనాలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల నుంచి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా 30 శాతం లాభాలను ఇవ్వాలని అదే విధంగా 18 రోజుల స్ట్రైక్ చేసినప్పుడు ప్రభుత్వం వారు 22 జీవో ఇస్తే దాని ప్రకారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు చెల్లిస్తామని, సింగరేణి యాజమాన్యం అగ్రిమెంట్ పైన సంతకాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, పంగ రాములు, కొమ్ము నాగేశ్వరరావు, మార్కెట్ అనీత, కందుకూరి భాగ్యలక్ష్మీ, గుర్రం సృజన్, పిట్టల శేఖర్, శ్రీనివాస్, మంద అజయ్, సందీప్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆహ్లాదభరిత పర్యావరణాన్ని అందించాలి



కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు23 - (ప్రభాతవార్త):

మొక్కలను నాటి, సంరక్షించి భావితరాలకు ఆహ్లాదభరిత వాతావారణాన్ని అందించాలని సింగరేణి సీఎండీ బలరామ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని ఇల్లెందు వసతిగృహంలో వనమహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతు ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో సింగరేణి సమీప గ్రామాలు, భూగర్భ గనులు, డిపార్టుమెంట్లు, ఓబీ డంపల్లో మొక్కలను పెంచుతున్నామన్నారు. గతేడాది 14,680హెక్టార్లలో 7.32కోట్లకు పైబడి మొక్కలను నాటామని, యేడాది 664హెక్టార్లలో 13.30లక్షల మొక్కలను పెంచాలనే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. సీఎండీ స్వయంగా 235 పండ్ల మొక్కలను వసతిగృహం ఆవరణలో నాటడం విశేషం. శుక్రవారం నాటిన మొక్కలతో కలుపుకొని ఇప్పటి వరకు సీఎండీ 18,291 మొక్కలను నాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం(ఐఎ)వెంకటరమణ, ఏజీఎం(ఫారెస్ట్) వివేక్‌బాబు, డీజీఎం(ఫారెస్టు) ఏబీ.హరినారాయణ, డీఎం(ఈఅండ్‌ఎం) వర్క్‌షాపు రాజీవ్‌కుమార్, మేనేజర్(ఫారెస్టు) ఆర్‌బీ.డేవిడ్ అభిలాష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు రక్షణేది...?

**- కొత్తగూడెంలో బయటపడ్డ కీచక ఉపాధ్యాయుడి బాగోతం**
**- తెలుగు టీచర్‌ను అరెస్టు చేసిన వన్‌టౌన్ పోలీసులు**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

"మొన్ననే కలకత్తాలో వైద్య విద్యార్థినిపై ఓ కీచకుడు దాడి చేసి అతి దారుణంగా హతమార్చాడు... ఆ సంఘటన నుంచి బయటపడకముందే కొత్తగూడెంలో కీచక ఉపాధ్యాయుడి బాగోతం బయటపడింది... ఇది విన్న తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అసలు ఆడపిల్లలకు రక్షణేది..? దేవాలయాల్లాంటి విద్యాలయాల్లో కూడా ఇలాంటి కిరాతకులు తయారయ్యారంటే ఒక మా పిల్లలను బడి మాన్పించక తప్పదేమో అంటూ వారు ఆవేదన చెందుతున్నారు. కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈ ఉదంతం బయటపడటంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా ఆగ్రహించారు. కీచక ఉపాధ్యాయుడిని దేహశుద్ది చేసేందుకు బయల్దేరారు. కానీ అంతలోనే రక్షఖభటులు వచ్చి అతన్ని లాక్కెళ్లిపోయారు..."

- ఉపాధ్యాయ వృత్తికే మచ్చలా మారుతున్న కీచక ఉపాధ్యాయులు...

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది... తల్లి.. తండ్రి.. గురువు... దైవం... అంటే తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుకు ఇచ్చాయి మన పురాణాలు. దైవం కన్నా ముందు వరుసలో గురువే ఉన్నాడు. అంటే విద్య నేర్చుకుంటే ఆ వ్యక్తి సమాజానికి ఉపయోగపడతాయని, అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న అని, ఆ విద్యాదానం చేస్తున్న గురువును దేవుడిలా కొలుస్తారు. అయితే అలాంటి పవిత్రమైన వృత్తికి మచ్చలా మారుతున్నారు ఇలాంటి కీచక ఉపాధ్యాయులు. కామంతో కళ్లుమూసుకుపోయి తమ పిల్లల వయస్సున్న వారితో అసబ్యకరంగా ప్రవర్తించడం సభ్యసమాజం సిగ్గుపడేలా ఉందని పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. గురువు అనే



పదం కూడా సిగ్గుపడేలా ఇలాంటి నీచుల చేష్టలు ఉన్నాయంటూ తల్లిదండ్రులు అసహ్యించుకుంటున్నారు. తమ తండ్రిలా భావించి తమకు వచ్చే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి వెళ్లే విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలంటూ చెప్తున్నారు.

- వన్‌టౌన్ పోలీసుల అదుపులో ఉపాధ్యాయుడు...

సింగరేణి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా ఇటీవల బదిలీపై వచ్చిన టీచర్ పిల్లలపై అసభ్యంగా చేతులు వేస్తున్నాడని, వెలికి చేష్టలు చేస్తున్నాడంటూ తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. వెంటనే అలాంటి ఉపాధ్యాయుడిని శిక్షించాలని తల్లిదండ్రులు పాఠశాల ఎదుట నిరసన తెలపడంతో వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే సదరు టీచర్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పూర్తి విచారణ చేస్తున్నారు.

# వార్డుల్లో పారిశుధ్య పనులు

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మేదరబస్తీ 19వ వార్డులో పారిశుధ్య పనులు నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటూ దోమల నివారణకై కాలువలలో దోమల మందు పిచికారి చేయించి నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ నీటిలో వేయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్ బండి నరసింహారావు, శానిటరీ



ఇన్‌స్పెక్టర్ చారి, మెప్మా టీఎంసీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ జవాన్ లక్ష్మణ్, ఆర్పీ రాధిక, వార్డు



కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బెల్లయ్యనాయక్‌కు సన్మానం



*పాల్వంచ, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ శుక్రవారం పాల్వంచ వచ్చిన సందర్భంగా కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన రమేష్‌రాథోడ్ తన ఇంటికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సత్కరించి తేనీటి విందు ఇచ్చారు. జిల్లా అధికారిక పర్యటన సందర్భంగా పాల్వంచకు వచ్చిన ఆయనకు రమేష్‌రాథోడ్ ఆత్మీయ ఆహ్వానం పలికారు. పాల్వంచ బస్టాండ్ ఎదురుగా ఎల్‌హెచ్‌పీఎస్, సేవాలాల్ సేన, కేటీపీఎస్, సింగరేణి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రరజా సంఘాలు, ఏహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ బానోత్, పాల్గొన్నారు.

## విద్యార్థుల వసతి గృహాల్లో పారిశుద్ధ్యం

*కారేపల్లి, ఆగష్టె 23, ప్రభాతవార్త :*

కారేపల్లిలో గల కస్తూరిబా విద్యాలయం విద్యార్థుల వసతి గృహాల్లో శుక్రవారం పారిశుద్ధ్యం నిర్వహించారు. విద్యార్థులు జ్వరాల భారిన పడకుండా దోమల నివారణ చర్యలలో భాగంగా దోమల మందు పిచికారి చేశారు. పరిసరాలను చెత్తాచెదారాన్ని తొలగించారు. దివెండలలో ఏర్పాటు చేసిన చెట్ల కొమ్మలను తొలగించి చెత్తను డంఫింగ్ యార్డుకు తరలించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్‌గా పొనిశెట్టి

*పాల్వంచ టౌన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*



బీజేపీ పార్టీ సభ్యత్వనమోదు జిల్లా కన్వీనర్‌గా పొనిశెట్టి వెంకటేశ్వర్లును నియమించారు. పార్టీ పటిష్టత కోసం పాటుపడుతూ పనిచేస్తున్న పొనిశెట్టి వెంకటేశ్వర్లుకు సముచిత స్థానం దక్కుతోందని, ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానంతో పాటు జిల్లా నాయకత్వం ఆయనకు మంచి పదవులను అప్పగిస్తోందని అభిమానులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్‌గా నియమి తులైన పొనిశెట్టి వెంకటేశ్వర్లును కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు.

## పంటలను పరిశీలించిన అధికారులు

*పాల్వంచ టౌన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

జగన్నాథపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మతల్లి గుడి సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఎయిర్‌వాల్ పగిలిపోయి లీకేజీ ప్రెజర్‌తో నీరు రావడంతో నీటి ప్రవాహానికి పంట పొలాలు కొట్టుకుపోతున్నాయి. అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పలితం ఉండటం లేదని రైతులు వాపోయారు. గతంలో చాలాసార్లు ఇలానే జరిగింది. అదే క్రమంలో నిన్న కూడా ఎయిర్ వాల్ పగిలిపోయి నీరు ప్రవహించడంతో రైతులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో తాత్కాలిక పనులు చేపట్టేందుకు ప్రయత్నం చేశారు. రైతులు అడ్డుకోవడంతో మిషన్ భగీరథ ఈఈ, డీఈలు సంఘటనా స్థలానికి చేరుకొని శాశ్వత పరిష్కారం కోసం పైప్‌లైన్ గుట్ట పక్కకు మార్చేందుకు పై అధికారులు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా రైతులకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పంతిని నరేష్, పాటి వీరభద్రం, గంధం నర్సింహారావు, మలిశెట్టి చంద్రశేఖర్, కొండం పుల్లయ్య పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఓపెన్ స్కూల్ అడ్మీషన్లు ప్రారంభం



*జూలూరుపాడు, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మీషన్ డ్రైవ్‌లో భాగంగా గురువారం జూలూరుపాడు తహసీల్దార్ స్వాతిబిందు చేతుల మీదుగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం స్త్రీశక్తి ఎంఈవో కార్యాలయంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ గురించి తెలిపారు. స్కూల్ కో ఆర్డినేటర్ లక్ష్మీనరసయ్య, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ గురుమూర్తిలు మాట్లాడుతూ... వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపిన వారు మళ్లీ ఓపెన్ టెన్త్, ఇంటర్ ద్వారా పై చదువులకు వెళ్లవచ్చని, ఉద్యోగులు అయితే ప్రమోషన్‌కి, ఉద్యోగ భద్రతకు టెన్త్, ఇంటర్ అవసరమని తెలియజేశారు. అదే విధంగా జూలూరుపాడు ఉన్నత పాఠశాలల్లో వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు దాని ప్రాముఖ్యతను తెలియజేసి తద్వారా చదువు మధ్యలో మానేసిన వాళ్ల తల్లిదండ్రులకు కానీ, బంధువులకు కానీ ఈ సదవాకాశాన్ని వనిఇయోగించుకునేలా తెలియజేయాలన్నారు. ఎంఈవో వెంకట్, ఉపాధ్యాయులు రామిరెడ్డి, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి



*జూలూరుపాడు, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని సీపీఎం మండల కమిటీ ఆద్వర్యంలో జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ స్వాతిబిందుకు అందించారు. పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ... మండలంలో ఒక సహకార బ్యాంకు నుంచి రుణమాఫీ వర్తించని రైతులు 2800 పై చిలుకు మంది ఉన్నారని, అలా చూసుకుంటే మండలంలో ఇతర బ్యాంకులతో కలుపుకుంటే సుమారు 5 నుంచి 6 వేల మంది వరకు ఉండే అవకాశం ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ మూడు విడతలుగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని చెప్పి ఆర్థికశాఖ మంత్రి, సీఎంలు గొప్పలు చెప్పడం సరికాదని అన్నారు. ఆచరణలో పూర్తిగా అమలు చేయకుండా రైతులను మోసం చేశారని, వెంటనే మిగిలిన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రరమంలో వల్లోజు రమేష్, బానోత్ ఈశ్వర్, గడదేశి కనకరత్నం, లకావత్ శ్రీను, పద్దం సుగుణ, గార్లపాటి వెంకటి, ప్రజా సంఘాల నాయకులు మౌలాలి, బొల్లి లక్ష్మయ్య, అభిమిత్ర పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతుల రుణమాఫీ చేయాలి

*బోనకల్, ఆగస్టు 23,, ప్రభాతవార్త :*

ఏలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షలు రుణమాఫీ వెంటనే చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ/్యలు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావులు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రూ. 2లక్షలు రుణమాఫీ ని ఎటువంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్దానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ అనిశెట్టి పున్నం చందరకు అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయ శాఖాధికారి కొండూరి విజయభాస్కర్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ.... ముక్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి, ఉప ముక్యమంత్రి రుణమాఫీపై పొంతనలేని ప్రకటనుల చేస్తున్నారని, దీనివలన రైతులలెఓ



ఆందోళన నెలకొని ఉందన్నారు. వైరాలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రూ. 2లక్షలలోపు రుణాలన్నింటిని మాఫీ చేసినట్లు స్పష్టంగా ప్రకటించారన్నారు. కానీ అనేక మంది రూ. లక్ష లోపు మాఫీ కానీ రైతులు కొన్ని మందలమంది సహకార సంఘాలలో ఉన్నారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ. 2లక్షలు పైబడి రుణం ఉన్న రైతులు ముందుగా ఎక్కువగా ఉన్న రుణాన్ని జమ చేస్తే ఆ తర్వాత ప్రభుత్వం రూ. 2లక్షలు జమ చేస్తుందని ప్రకటించారన్నారు. కానీ మంత్రులు స్పష్టమైన ప్రకటనలు చేయకపోవడం వల్ల రైతులలో ఆందోళన నెలకొని ఉందన్నారు. అనంతరం తహాశీల్దార్ స్పందిస్తూ రూ. 2లక్షలలోపు గల రైతులు రుణమాఫీ కానీ మాట వాస్తవమేనని కానీ ఇందులో ఆధార్ కార్డు లేకపోవటం వలన, కొంత మంది భూములు అమ్ముకోవటం, కొంతమందికి ఆధార్ కార్డులో తప్పులు పడటం వలన రుణమాఫీ కాలేదన్నారు. అటువంటి వారు తమ పూర్తి డాక్యుమెంట్స్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని వారందరికి రూ. లక్షలు రుణం లోపు గల రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, వారందరి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంటుందని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందికొండ శ్రీనివాసరావు, చిట్టుమోదు నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సునీత, ఏడునూతల లక్ష్మణరావు, పొన్నం రాంబాబు, ఆళ్ళ ప్రసాదరావు, పెద్దపోలు కోటేశ్వరరావు, దొండపాటి సత్యనారాయణ, జోనిబోయిన గురవయ్య, ఎర్రదేశి నర్సింహారావు, మచ్చ గురవయ్య, మర్రి తిరుపతిరావు, బోయినపల్లి పున్నయ్య, చలమల హరికృష్ణరావు, కిలారి సురేష్, గుగులోతు పంతు, బూర్గుల అప్పాచారి, పుచ్చకాయల వల్లరాజు, ఉప్పర శ్రీను, బోయినపల్లి సూర్యనారాయణ, బిల్లా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ధరణి పెండింగ్ దరకాస్తులను పరిష్కరించాలి

**-పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి**
**- ఎండివోలు,తహాశీల్దార్‌లతో వేర్వేరుగా సమీక్షలు**
**-ప్రత్యేక ఆదేశాలిచ్చిన అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్**

*మధిర,ఆగస్టు23ప్రభాతవార్త*



ధరణి పెండింగ్ దరకాస్తులను యుద్దప్రాతిపదికన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ ఆదేశించారు. శుక్రవారం మధిర మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఆయన ధరణి పెండింగ్ దరకాస్తులు, ప్రజావాణి ఆర్జీలు, ఓటరుజాబితా సవరణలపై రెవెన్యూ అధికారులతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ దరకాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యాన్ని ఏర్పర్చుకుని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రజావాణి దరకాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని సోమవారం వచ్చిన దరకాస్తులను వారంరోజులలోగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. తిరష్కరించి వాటి విషయమై ఆర్జీచేసుకున్న వారికి తెలపాలన్నారు. ఓటరు జాబితా సవరణల్లో పొరపాట్లు జరగకుండా చూడాలని, ఇంటింటిసర్వేను పరిష్టంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నియమనిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదుచేసుకునేలా చూడాలని ఆదేశించారు. ఈసమీక్షా సమావేశంలో మధిర నియోజకవర్గం పరిధిలోని తహాశీల్దార్‌లు,నాయబ్ తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

**పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి :**

పర్యావరణం పారిశుద్ద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం మధిరలోని వ్యవసాయమార్కెట్‌యార్డ్‌లో మధిర నియోజకవర్గం పరిధిలోని ఎంపిడివోలు,ఎంపివోలతో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటుచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.పిచ్చి మొక్కలు,పొదలు నీటినిల్వలు లేకుండా చూడడంతో పాటు డ్రైనేజీవ్యవస్థ సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ జ్వరాలు వచ్చిన ప్రాంతాలలో వైద్యఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గం పరిధిలోని ఎండివోలు,ఎంపివోలు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో హెల్త్‌క్యాంపు ఏర్పాటు



*బోనకల్, ఆగస్టు 23,, ప్రభాతవార్త :*

నారాయణపురం, తూటికుంట్ల, చొప్పకట్లపాలెం, ఆళ్ళపాడు, గోవిందాపురం గ్రామాల్లో హెల్త్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా జ్వరాలు ఉన్న కారణంగా ఈ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రజలకు మందులు ఇచ్చి అవసరమైన వారికి పరీక్షలు, అందరికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా ఇంటి చుట్టూరా పరిసరాల పరిశుభ్రత పాటించి వారి ఇండ్లల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రతగా ఉంచుకోవాల్సిందిగా సూచించారు. ఇండ్లలో పాత టైర్‌లు, పూలకుండీలు, కూలర్‌లు, ఫ్రీజ్ వెనుక కంటైనర్ వీటిలో నిల్వ ఉండే నీటిలో దోమలు ఎక్కువ పెరుగుతాయి. కావున నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వారంలో 2సార్లు మంగళ, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయి. కావున సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా॥ ప్రశ్యాంత్, డా॥ కావ్య, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పి సిందు, ఏఎన్‌ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



*బోనకల్ ఆగస్టు 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ జానీకి రూ. 14వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గోవిందాపురం ఎల్ గ్రామంలో శుక్రవారం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్బంగా షేక్ జానీకి ఇటీవల శస్త్ర చికిత్స నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ద్వారా షేక్ జానికి రూ. 14వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైయ్యాయి. అందుకు సంబందించిన చెక్కును జానకి పొన్నం వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈసందర్బంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... నిరుపేతలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్య చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్దిక సహాయం అందుతుందన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషితో జానకి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. సీపీఎం అటువంటి వారికి అండగా ఉంటూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించేందకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, సీపీఎం నాయకులు ఏడునూతల లక్ష్మణరావు, చంద్రయ్య, ఉమ్మనేని రవి, కళ్యాణపు బుచ్చయ్య పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ అందచేత

*మధిర,ఆగస్టు23ప్రభాతవార్త*




సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి తన ఫోన్‌ను సిఇఎల్‌ఆర్ పోర్టల్‌ద్వారా విచారించి పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య శుక్రవారం తిరిగి అతనికి అప్పగించారు.కృష్ణాపురం గ్రామానికి చెందిన సురేష్ అనేవ్యక్తి మధిరకు వస్తున్న క్రమంలో తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఇతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెల్‌ఫోన్‌ను పోర్టల్‌ద్వారా కనుక్కొని అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

అభినందనలు : విధినిర్వహణలో బాద్యతాయుతంగా పనిచేస్తున్న టౌన్ఎస్ఐ సంధ్యను శుక్రవారం మహాదేవపురానికి చెందిన ఆజాద్‌యూత్ చేజర్లమల్లిఖార్జున్ ఆధ్వర్యంలో సభ్యులు అభినందించారు.

# మాట ఇచ్చాం - పంట రుణమాఫీ చేశాం

*చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకే అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట రుణమాఫీ చేసి తీరిందని కిసాన్ సెల్ మండల అద్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కడుపుమంటతో రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు చేస్తున్నరన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఆనాడు రైతుల బాధలు కపబడలేదా? అని ప్రశ్నించారు.ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50వేల రూపాయలు అయిన మాఫీ చేయలేదన్నారు. సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు విని ఆగం కావోద్దని అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతులు స్ధానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందించాలన్నారు.

# గజానికో గుంత... ప్రయాణం సాగేదెలా..?







**అదుపు తప్పితే కథ అడ్డమే...!**

**గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పుణ్యమా...**

**గ్రావెల్ టిప్పర్లతో పాడైన రోడ్డు**

**మండల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పరిసర గ్రామాల్లో అధ్వాన్నంగా తయారైన రోడ్లు**

కొణిజర్ల, ఆగస్టు 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హైవే రోడ్ల విస్తరణలో భాగంగా ఆయా జాతీయ రహదారులకు అనుసంధానం చేసే క్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్లను నిర్మించి, అభివృద్ధికి బాటలు వేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్లను కొణిజర్ల మండల పరిధిలో నిర్మాణ పనులు జరుగుతున్న పరిసర గ్రామాలైన బస్వాపురం, గోపవరం, పెద్దమునగాల, చిన్నగోపతి తదితర గ్రామాల పరిధిలలో ఓవర్ లోడ్‌తో గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్లు నిరంతరం ప్రయాణం కొనసాగించడంలో గతంలో వేసిన ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిగా ధ్వంసమై ఎక్కడికక్కడ గుంటలు పడి గజానికో గుంట అన్న చందంగా మారి అధ్వానంగా తయారైన దుస్థితి నేడు ఉండడంతో ఆయా గ్రామాల నుండి ప్రజలు నిత్యం ప్రయాణం కొనసాగిస్తూ ఉండడం మరో పక్క వర్షాకాలం కారణంగా వర్షపు నీటితో పూర్తిగా నిండి ఉన్న గుంటలతో ప్రయాణీకులు ఎక్కడ జారీ పడతామనే భయంతో అదుపు తప్పితే కథ అడ్డం తిరిగినట్టేనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆయా గ్రామాల పరిధిలో రోడ్ల పరిస్థితి ఇంత అధ్వాన్నంగా మారినా కూడా నాయకులు కానీ, సంబంధించిన ప్రభుత్వ అధికారులు కూడా పట్టింపు కరువు. అటు గ్రీన్ ఫీల్డ్ హైవే టిప్పర్ల కారణంగా దెబ్బతిన్న రోడ్లను గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ సంస్థ రోడ్లు ఏలా పాడైతే నాకేంటి సంబంధమనే ధోరణితో మరమ్మత్తులు చేయకపోవడం గమనార్హం. సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి పాడైన రోడ్లకు కనీసం తాత్కాలికంగానైనా మరమ్మత్తులు చేపట్టి ప్రయాణం సాఫీగా సాగే విధంగా కృషి చేసి ప్రాణాలు కాపాడాలని, ప్రయాణీకులు, ప్రజలు కోరుతున్నారు.

# రాధ మరణానికి పోలీసులే బాధ్యత వహించాలి

**-మావోయిస్టు నేత గణేష్**

చర్ల, ప్రభాతవార్త :

శత్రువుకు కోవర్టుగా మారి విప్లవ ద్రోహానికి పాల్పడిన బంటి రాధ అలియాస్ నీల్సో మరణంపై పోలీసులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించండి, రాధ మరణానికి పోలీసులే బాధ్యత వహించాలని నిలదీయండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర – ఒడిస్సా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ శుక్రవారం లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది ... పార్టీని, విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి పోలీసులు బంటి రాధను విప్లవ ద్రోహిగా మార్చి కోవర్టు కుట్రలో భాగం చేసి ఆమె మరణానికి కారకులయ్యారని, చివరకు బంటి రాధే తాను చేసిన ద్రోహానికి మరణ శిక్షణ విధించడమే సరైందని మనస్ఫూర్తిగా అంగీకరించిందని, పోలీసుల కుట్రలో నాలా ఎవరూ ద్రోహిగా మారకూడదని విప్లవ శ్రేణులకు విజ్ఞప్తి చేసిందని తెలిపారు. పోలీసులు రాధ ద్వారా పన్నిన భారీ దాడి పథకాన్ని విఫలం చేయడంతో పాటు అందులో ముఖ్యులైన కొందరు ద్రోహులకు అనివార్య స్థితిలోనే భౌతిక శిక్షలు విధించామని ఈ విషయాలను ఏవోబీఎస్‌జడ్‌సీ వివరంగా పత్రికా ప్రకటన చేసిందని పేర్కొన్నారు. ఈ వాస్తవాలపై పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి ప్రకటనలు చేయ కుండా సమస్యను పక్కదారి పట్టించే ప్రయతాలకు పూను కున్నారని,



ఆందుకు ఆమె కులాన్ని, జండర్‌ను ఉపయోగించుకుని అవాస్తవాలతో కూడిన ప్రచారం చేస్తున్నారని, అందుకు పోలీసులే కొన్ని సంఘాల పేర్లతో పోస్టర్లు, ప్రకటనలు, పాటలు విడుదల చేశారని ఆరోపించారు. బంటి రాధ సమాజంలో పీడిత వర్గ మహిళగా ఎన్నో సమస్యలను ఎదు ర్కొందని, వాటికి పరిష్కారంగా విప్లవ రాజకీయాలను మనస్ఫూర్తిగా స్వీకరించి స్వచ్ఛం దంగా పార్టీలో చేరిందని, సాధారణ సభ్యురాలు స్థాయి నుంచి అనతికాలంలోనే నాయకత్వ స్థానంలోకి ఎదిగిందని, కానీ రానురాను తప్పుడు భావాలను సరిదిద్దుకుందని, ఫలితంగా రాజకీయ పథంపైపు అడుగులు వేసిందని, ఈ క్రమంలో తన కుటుంబ బలహీనతలను పోలీసులు వాడుకుని విప్లవద్రోహిగా మార్చారని, ఇప్పుడు ప్రజలు, విప్లవాబి .మానులలో గందరగోళాన్ని, అపో హల్ని, అనుమానాలను రేకెత్తిం చడానికి పడరాట్లు పోలీసులు పడుతున్నారని ఆరోపించారు. బంటి రాధ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు వాస్తవాలను గ్రహించి రాధ మరణానికి కారణ మైన పోలీసులను నిలదీయాలని, నేడు పార్టీపై కగార్ పేరుతో కొనసాగుతన్న నిర్మూలన యుద్ధంలో దాన్ని ప్రతిఘటిస్తూ ఓడించడానికి, విప్లవోద్యమాన్ని పురోగమింపజే యడానికి ప్రజలు, పార్టీ అనన్య త్యాగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పోలీసుల చుట్టివేత వలయాలలో కూడా రాధ మృతదే హాన్ని కుటుంబసభ్యులకు అందజేసే మా వంతు బాధ్యతను నెరవేర్చడానికే తెలంగాణ సరిహ ద్దులోని జనసంచార ప్రాంతంలో శవాన్ని వదిలి పెట్టాల్సి వచ్చిందని, ఇది నిర్లక్ష్యం కాదని, ఇది మాబాధ్యతగానే చేసామనేది కుటుంబసభ్యులు గమనించాలని కోరుతున్నట్లు, వీలుంటే మరిన్ని వాస్తవాలను కుటుంబ సభ్యులకు తెలియజేయడానికి ప్రయత్నిస్తామని, పోలీసుల మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీగాయత్రి యాగం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

శ్రావణ శుక్రవారం సందర్భంగా శిల్పినగర్‌లోని శ్రీదుర్గాగాయత్రి త్రిశక్తి పీఠం, ఐటిడిఏ రోడ్డు శివారులో గల శ్రీగాయత్రి గోశాల నందు శ్రీవరలక్ష్మి గాయత్రి దేవికి ప్రత్యేక పూజలు, గోపూజ ఆచరించి శ్రీలక్ష్మీగాయత్రి యాగాన్ని వైభవంగా నిర్వహించారు. గోశాల నిర్వహకులు కే.వీ.సుబ్రహ్మణ్యశర్మ గోవుల యొక్క ప్రాధాన్యత గురించి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి దంపతులు, సరోజిని, వరలక్ష్మి, మేఘన, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకవచాలంకరణలో దర్శనమిచ్చిన రామయ్య

**-నేత్రపర్వంగా రామయ్య కల్యాణం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కావున మూలవరులకు స్వర్ణకవచాలతో అర్చకస్వాములు అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణ తంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూ స్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవ స్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు,అక్షతలు పంపిణీ చేశారు.

## గోదావరి కరకట్టపై బుంగలు పూడ్చివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ముగూడెం గోదావరి వద్ద కరకట్టపై ఉన్న బుంగలను ఇరిగేషన్ శాఖ అధికారులు మట్టితో పూడ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు గోదావరి కరకట్టపై అనేక బుంగలు ఏర్పడి కరకట్ట ప్రమాద స్థాయిలో ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే ద్వారా ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాలతో డీఈ మధుసూదన్‌రావు ఆదేశాలతో, ఏఈ రాజుసుహాన్ పర్యవేక్షణలో కరకట్టపై జంగిల్ క్లియరెన్స్ చేయించి కరకట్ట బుంగలకు మరమ్మత్తులు చేపట్టారు. కరకట్ట పటిష్టతకు మట్టిని తోలి బుంగలు పూడ్చారు. గోదావరి వరదల వల్ల కరకట్టకు ఎటువంటి ప్రమాదం లేదని, ఇరిగేషన్ అధికారులు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది ఎం.డీ.మస్తాన్‌వలీభేగ్, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు





**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 23,ప్రభాతవార్త:**
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బుధవారం ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 మిషన్ యొక్క చారిత్రాత్మక విజయానికి గుర్తుగా భారతదేశం తన మొట్ట మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటుందని సరిగ్గా ఏడాది క్రితం ఆగస్టున విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలాన్ని విజయవంతంగా తాకింది. ఇది చంద్రుడిపై ల్యాండింగ్ సాధించిన నాలుగో దేశంగా చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా భారతదేశం నిలిచినందుకు గర్వకారణం అని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ ఈ స్మారక ఘట్టానికి గుర్తుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా అధికారికంగా ప్రకటించారని, అంతరిక్ష పరిశోధన అన్వేషణలు భారతదేశము యొక్క గణనీయమైన పురోగతిని ఈ వార్షిక వేడుక గుర్తిస్తుందని ఈ అత్యాధునిక రంగంలో దేశం యొక్క సాంకేతిక పురోగతిని హైలైట్ చేస్తుందన్నారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ అంతరిక్ష దినోత్సవం యొక్క ఉద్దేశం మానవ విజయాలను జరుపుకోవడం దేశ యువతులను ప్రేరేపించడం అంతరిక్ష అన్వేషణ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జాతీయ ఐక్యతను ప్రోత్సహించడమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిద విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## శ్రీముత్యాలమ్మ దేవాలయంలో ఆడపడుచులకు తాంబూలాలు

**-శ్రావణమాసం చివరి మంగళవారం 27న ఆడపడుచులకు అమ్మవారి తాంబూలాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా చివరి మంగళవారం ఈ నెల 27వ తేదీన ఆడపడుచులకు అమ్మవారి దేవాలయం నుంచి తాంబూలాలను అంద జేస్తున్నట్లు ఆలయ కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి ఏటా శ్రావణ మాసం చివరి మంగళవారం రోజున అమ్మవారి భక్తులైన ఆడపడుచులకు దేవస్థానం నుంచి తాంబూలం అమ్మవారి వద్ద పూజలు నిర్వహించిన పసుపు, కుంకుమ, గాజులు, రవికెల బట్ట ప్రసాదం కూడిన తాంబూలాలను ఆడప డుచులకు అందించే ఆనవాయితీ వస్తుంది. అలాగే ఈ సంవత్సరం శ్రావ ణ మాసం చివరి మంగళవారం రోజైన ఈ నెల 27వ తేదీన ఆడ పడుచులకు తాంబూలాలు అందించేందుకు అన్ని సంసిద్ధం చేశామని, కమిటీ తెలిపింది. ఆ రోజున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు, డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ, అమ్మవారికి మంగళహారతులు, అనంతరం తాంబూలాలు అందించే కార్యక్రమం, మధ్యాహ్నం భక్తుల సహాయసహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆడ పడుచులు, భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేసింది.

# నాణ్యతతో కూడిన వంట సరుకులు సరఫరా చేయాలి

**-ఐటిడిఏ ప్రాజెక్టు బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
2024 -2025 సంవత్సరానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో నాణ్యతతో కూడిన వంట సరుకులు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటడిఏ సమావేశ మందిరంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, డీయంజీసీసీ దావీదు, ఏజెన్సీల ద్వారా సరఫరా అయ్యే వంట సరుకుల కొరకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాశాలలు, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికరమైన ఆహారం అందించడానికి విద్యార్థిని, విద్యార్థులకు కాస్మోటిక్ సరఫరా చేయడానికి, జిల్లాలోని పేరుగాంచిన ఏజెన్సీల ద్వారా టెండర్ ప్రక్రియ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని, వంటకు సంబంధించిన నిత్యావసర సరుకులు, కాస్మోటిక్స్ నాణ్యతతో కూడినవి సరఫరా చేయాలని, ఏ మాత్రం కల్తీ సరుకులు గనుక సరఫరా చేస్తే విద్యార్థిని, విద్యార్థుల యొక్క ఆరోగ్యం చెడిపోవడమే కాక చదువుకు భంగం కలగుతుందని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన సరుకులు, కాస్మోటిక్ సరఫరా చేయాలని, పాఠశాలల నుంచి కానీ, వసతి గృహాల నుంచి కానీ, సరుకులు, కాస్మోటిక్ సరఫరా విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జీసీసీ అధికారులు, మేనేజర్లు, ఏజెన్సీల వారు సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యతగా ఉన్నవి, లేనివి గమనించాలని, నాసిరకంగా ఉన్న సరుకులు, కాస్మోటిక్ పాఠశాలలకు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. సంబధిత హెచ్ఎంలు వార్డెన్లు పాఠశాలలకు, వసతి గృహాలకు ఏజెన్సీదారులు సరఫరా చేస్తున్న వంటకు సంబంధించిన నిత్యావసర సరుకులు, కాస్మోటిక్ పూర్తిగా పరిశీలించిన తరువాతనే తీసుకోవాలని ఆయన అన్నారు. నాసిరకంగా ఉన్న సరుకులు సరఫరా చేస్తే వెంటనే మా దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వికాసం పాఠశాల హెచ్.ఎం అరుణకుమారి, ఏటిడీవోలు అశోక్‌కుమార్, సత్యవతి, జీసీసీ మేనేజర్ లక్ష్మోజీ, నర్సింగ్‌రావు, పాపారావు, జయరాజు, అకౌంటెంట్ కరీం, హెచ్‌డబ్ల్యూవోలు మాధవి, వసంత, లక్ష్మీ, నరేందర్, హనుమంతరావు, వాల్‌సింహ, ఏజెన్సీదారులు పాల్గొన్నారు.





## వశిష్ఠ రెసిడెన్సీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పొదెం వీరయ్య

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నాళ్ళ సాయిచంద్, శ్రీరంగం సుమన్‌లకు చెందిన వశిష్ఠ రెసిడెన్సీ ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి సమీపంలో నిర్మించిన ఈ రెసిడెన్సీ భక్తులకు అనువుగా అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేశారని, భక్తులందరికి మంచి సేవలందించాలని నిర్వహకులకు సూచించారు. ఈ వ్యాపారంలో నిర్వహకులు కూడా శ్రీరాముల వారి ఆశీస్సులతో ఆదాయ లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో సీఐ సంజీవరావు, పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ప్రముఖ న్యాయవాది జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**-ఆర్లగూడెంలో ఫ్రైడే, డ్రైడేను పరిశీలించిన వైద్యాధికారి పుల్లారెడ్డి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పలు సబ్‌సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. పెద్ద ఆర్లగూడెం గ్రా మంలో నిర్వహిస్తున్న ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ... ఇంటి పరిసరాలలోని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, జ్వరాలు వస్తే వెంటనే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను కానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ పరీక్షలు చేయించుకోవాలని ఆర్ఎంపీల వద్దకు వెళ్ళి వైద్యచికిత్సలు చేసుకోవద్దని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పెద్దఆర్లగూడెంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న రక్తపరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుంచి అనుమతులు తెచ్చుకునే వరకు ల్యాబ్‌ను నిర్వహించవద్దని నిర్వహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యసిబ్బంది నర్సమ్మ, పలువురు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థిని హత్యను ఖండిస్తూ నిసరన

**పీడీఎస్‌యూ,పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ర్యాలీ**




**సారపాక, ప్రభాతవార్త :**
కలకత్తాలోని ఆర్.జీ.కార్ మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న మౌమితపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ సారపాకలోని పీడీఎస్‌యూ, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో 400ల విద్యార్థిని, విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రణయ్‌కుమార్‌లు మాట్లాడుతూ .. నిర్భయ, దిశ లాంటి చట్టాలు ఉన్నప్పటికి నేడు దేశంలో మహిళలపై రక్షణ కరువైందని, మౌమితపై అత్యాచారం జరిగిన 16 రోజులు గడిచినప్పటికి బెంగాల్ ప్రభుత్వం ఇప్పటివరకు కనీస ప్రాథమిక నివేదిక కూడా ఇవ్వలేదని, అత్యాచారం జరిగిందని పోస్టుమార్టం రిపోర్ట్‌లో డాక్టర్‌లు స్పష్టం చేసిన అక్కడి అధికారులు ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకుడు రవి, పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షుడు కోడిమి రాధ, నాయకులు సోడె అచ్చమ్మ, కృపారాణి, వెంకటరమణ, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు వర్షా, నాయకులు కళ్యాణి, నరేష్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన చట్టాల అమలుకు ప్రజాభిప్రాయ సేకరణ

## -నూతన ఆర్‌వోఆర్ చట్టం

## కమిటీ సభ్యులు సునిల్

మహబూబాబాద్,ఆగస్టు23,(ప్రభాతవార్త

నూతన చట్టాల అమలుకై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని ధరణి, నూతన ఆర్‌వోఆర్ చట్టం కమిటీ సభ్యులు సునిల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నూతన ఆర్‌వోఆర్ చట్టంపై జిల్లా అధనపు కలెక్టర్‌లు లేనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమి సునిల్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే నూతన ఆర్ఓఆర్ చట్టం రూపకల్పనలో ప్రజలు, రైతులు, సీనియర్ అధికారుల నుండి అభిప్రాయ



సేకరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతుల సౌకర్యార్ధం ఈ నూతన చట్టాన్ని రూపొందించడం జరుగుతుదన్నారు. ప్రతి గ్రామానికి సంబందించి హక్కుల రికార్డు తయారుచేయడం, ఏ సమయంలో ఏ విధంగా భూమి కొనుగోలు తదితర విషయాలకు సంబందించి వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయడం తదితర అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి కలసి నిర్ణయం తీసుకొనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం 80శాతం వరకు జిల్లాలో భూసమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారాలు నూతన చట్టాల ద్వారా అమలు జరుగుతుంద న్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు, వివిధ వర్గాల ప్రజలు, ఆర్డీవో నర్సింహరావు, న్యాయవాది సురేష్, రైతు ఏనుగు వెంకట్‌రెడ్డి, మల్లయ్య, బోడ రమేష్, ఐలమల్లు, మార్నేని వెంకన్న, తహాశీల్దారు భగవాన్‌రెడ్డి తదితరులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అధనపు కలెక్టర్ డేవిడ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాస్థాయిలో వచ్చిన అభిప్రాయాలను రాష్ట్రానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహాశీల్దార్లు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

## - మణుగూరు తహాశీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :



ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మణుగూరు తహాశీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. మణుగూరు రెవెన్యూ గ్రామం రాజీవ్‌గాంధీనగర్ సర్వేనెంబరు 138లో శక్రవారం హెచ్చరికబోర్డును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీనగర్ సర్వేనెంబరు 138లో విలువైన ప్రభుత్వభూమిని ఆక్రమించి లారీయార్డుగా వాడుకుంటున్నారని, అట్టిభూమిలో హెచ్చరికబోర్డును ఏర్పాటుచేసినట్లు ఈభూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ఐ లీలావతి, రెవెన్యూసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్‌లో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదర్శనగర్, కమలాపురం గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ నిషాంత్‌రావు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, వెంకటలక్ష్మి, పూలకుమారి, అరుణ, హిమబిందు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజ్

## కలుషితమవుతున్న నీరు

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండల మండలంలోని భట్టుపల్లి గ్రామంలోని వాటర్‌ట్యాంక్ సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నుండి నీరులీకై బురదమయంగా మారింది,లీకు జరిగిన ప్రాంతంలో బురదనీటిలో పశువులు సంచరించి బురదనీరు ప్రదాన ప్రధానపైపులగుండా నీరు సప్లైలేని సమయంలో అదేనీరు వెళ్లడంతో వాటిని ఇంటింటికి నల్లాల ద్వారా త్రానీరు వాడటంతో అనేక మంది స్థానికులు రోగాల బారీన పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అసలే సీజనల్ వ్యాధులతో జనం అల్లాడిపోతున్నారు.దీనిని మానిటరింగ్ చేసే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికైన అధికారులు పైప్‌లైన్ లీక్ సరిచేసి పరిశుద్ధమైన జలాలను అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.



# గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలి

## -అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారి

## -ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్

మహబూబాబాద్,ఆగస్టు23,(ప్రభాతవార్త



అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యాలయంలో సాధారణ ట్రాన్స్ ఫర్‌లు జరిగినా కొందరు అధికారులు వెళ్లకుండా జిల్లా కార్యాలయంలోనే తిష్ట వేసుకున్నారన్నారు. అటువంటి వ్యక్తులు గత పది సంవత్సరాల నుండి ఇక్కడే పనిచేస్తూ అధికారులకు, ఉద్యోగులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. మరికొంతమంది హాస్టల్ వర్కర్లు జిల్లా కార్యాలయంలో అవసరానికి మించి ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. జిల్లా కార్యాలయంలో ఐటిడిఏ పిఓ పేరు చెప్పుకుంటూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితో బేరసారాలు మాట్లాడుకోవాలని అంటున్నారని అన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించిన అవినీతి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిపై వెంటనే ఏసిబి దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భీమానాయక్, హత్తిరాంనాయక్, మంగిలాల్‌నాయక్, సాయినాయక్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

బయ్యారం,ఆగస్టు23,(ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందిం చుకో వాలని జెడ్పిహెచ్‌ఎస్ కొత్తపేట ప్రధానోపా ద్యాయులు వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన చంద్రయాన్3 మోడల్, ప్రత్యేక హ్యోమగామి వేశాధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు వెంకటాచార్యులు, సైన్స్ టీచర్ ప్రకాష్‌రెడ్డి, నహెద్, సరస్వతి, గోవర్ధన్, అద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయవ్యాది నివారణకై కృషిచేయాలి

మహబూబాబాద్,ఆగస్టు23,(ప్రభాతవార్త



క్షయ వ్యాది నివారణకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని సబ్‌యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యుపిఎస్‌సి మహబూబాబాద్ నందు నిర్వహించిన క్షయవ్యాది నివారణ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని అంబేద్కర్‌నగర్, గుమ్ముడూర్, బెస్తబజార్ సబ్‌సెంటర్ల పరిధిలో సేకరించిన 51తెమడ కప్పులను ప్రభుత్వ ఆసుపత్రిలోని టిహబ్‌లో పరీక్షించి పాజిటివ్ అని తెలితే ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక రెడ్యానాయక్ కాలనీలో ఫ్రైడే డ్రైడే నిర్వహించి దోమలను అరికట్టేందుకు తిమోపాస్ బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లినట్లు తెలిపారు. అలాగే డెంగ్యూ పాజిటివ్ వచ్చిన జిలకర్ర వినయ్ అనే వ్యక్తిని పరీక్షించి తగు జాగ్రత్తలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి, ఏఎన్ఎంలు విజయకుమారి, సుమలత, హెల్త్ అసిస్టెంట్ శ్రీహరి, ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడోద్దు

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళిధర్

మరిపెడ,ఆగస్టు23,(ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వార్డెన్‌లు చెలగాటం ఆడకుండా నాణ్యమైన భోజనం, విద్యను అందించేలా కృషిచేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని మహాత్మజ్యోతిబాపులే పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న వంటశాల, స్టోర్‌రూం, డైనింగ్‌హాల్, పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులతో ఆరోగ్య సమ్యలు ఎమైనా ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు దరిచేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులు భోజనానికి ముందు సబ్బుతో కాళ్లు,చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. అద్యాపక బృందం సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి డాక్టర్ సుదీర్‌రెడ్డి, డాక్టర్ రవి, ఎంపిడివో విజయ, డిపిఎంవో వనకర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, ఏఎన్ఎం సరళ, సాయికృష్ణ, ప్రిన్సిపల్, అద్యాపక బృందం పాల్గొన్నారు.



# సొసైటీలోని అవినీతిపై దర్యాప్తు జరపాలి:నాయిని రాజు



*ఇల్లెందు, ఆగస్టు 23,ప్రభాతవార్త:* ఇల్లెందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై దరా ్యప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల దగ్గర నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన సొసైటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కొంత మంది రైతులు స్వతహాగా వ్యవసాయం చేయాలని ప్రయత్నం చేస్తే వారికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు దొరకని పరిస్థితి ఉందన్నారు. అదే వ్యాపరస్థుల మీద ఆధారపడితే మాత్రం అన్ని దొరుకుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వ్యాపారులు ఏది అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడం, వారి మధ్య అనేక తగాదాలు ఉన్నా రైతులను మోసం చేయడంలో మాత్రం అందరు ఐక్యంగా ముందుకుపోతున్నారని ఆరోపించారు. రైతులను నిలువునా మోసం చేస్తూ వారి రక్తం తాగుతున్న వ్యాపారులపై కూడా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని రుణాలు ఇచ్చినా ఇంకా రైతులు వ్యాపారులమీద ఎందుకు ఆధారపడుతున్నారో లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీ ద్వారా రైతులకు సబ్సిడిపై ఎరువులను ఇవ్వాల్సి ఉండగా వ్యాపారులకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తున్నదని తెలిపారు. రైతులు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారంటే సొసైటీ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లేనని అన్నారు. రైతుల సహకార సంఘం కాస్తా వ్యాపారులు సహకార సంఘంగా మారిందని ఘాటుగా విమర్శించారు. విత్తనాల నుండి ఎరువుల సరఫరా వరకూ అన్ని వ్యాపారుల కనుసన్నల్లోనే నడుస్తున్నదని ఆరోపించారు. రైతుల పేరుతో ఎరువులను వ్యాపారులు తీసుకెళ్లి మళ్లీ అవే ఎరువులను రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీకి వచ్చిన ఆదాయంపై, ఇతర విషయాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఎ.కిరణ్, రేసు బోసు, ఆజ్మీర బిచ్చా, శంకర్‌లున్నారు.

## గుండాలలో కోనో కార్పస్ మొక్కల తొలగింపు



*గుండాల, ప్రభాతవార్త:* గుండాల మండలంలో ముఖ్యంగా ప్రధాన రహదారితో పాటు వివిధ ప్రాంతాలలో ఉన్న కోనో కార్పస్ మొక్కలను పంచాయతీ అధికారులు శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ మొక్కలను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. విషతుల్యమైన ఈ మొక్కల వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశ్యంతో మొక్కలను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. తొలగించిన మొక్కల స్థానంలో తిరిగి వేరే మొక్కలను నాటనున్నట్లు పేర్కొన్నారు.

## లాలయ్యకు బీఆర్ఎస్ శ్రేణుల నివాళులు



*గుండాల, ప్రభాతవార్త:* బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొర్స లాలయ్య మృతి పార్టీకి తీరని లోటని నాయకులు వట్టం రవి, మండల అధ్యక్షుడు భాస్కర్, ఆళ్లపల్లి పార్టీ అధ్యక్షుడు నరసింహారావు, పిఏసి ఛైర్మన్ రామయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం లాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాలయ్య ఎంతో వ్యక్తిత్వం కల వ్యక్తి అని పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. లాలయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటాని మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ అక్షుడు రేగా కాంతారావు సైతం కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, అజ్జు, వీరన్న, లక్ష్మీనారాయణ, సుధాకర్, రమేశ్, సర్సింహారావు, మల్లయ్య, రవి, ప్రమోద్, ప్రశాంత్, బుచ్చిరాములు, తాటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురంలో మెగా వైద్య శిబిరం

*చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త* జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశానుసారం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ఆధ్వర్యంలో మండల పరిధిలోని కోనాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రారంభించారు.

## ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* సెప్టెంబర్ 5వ తేదీన ఖమ్మంలో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో తోడేటి నాగేశ్వర్‌రావు అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సెప్టెంబర్ 5వ తేదీన ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లు 3 నేర చట్టాల సవరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని అన్నారు. ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు,కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గౌని నాగేశ్వర్‌రావు, జటంగి వెంకన్న, కొప్పుల శ్రీనివాస్, పందిర్లపల్లి వీరన్న, ఎనగంటి రమేశ్, రామిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

## అక్రమంగా సొసైటీ ఎరువులను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* అధికార పార్టీకి చెందిన నాయకులే రైతులకు దక్కాల్సిన ఎరువులను సొసైటీ ద్వారా అక్రమంగా తరలించుకుపోవడం బాధాకరమని వెంటనే ఎరువులను అక్రమంగా తరలించిన వారిపై అందుకు సహకరించిన అధికారులపై వెంటనే చర్యల తీసుకోవాలని మాజీ ఆత్మఛైర్మన్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు భావుసింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సొసైటీ కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడుతూ ఒక వైపు రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి వేచి ఉన్నప్పటికీ దొరికే పరిస్థితి లేదని అదే విధంగా ప్రయివేటు వాయపారుల నుంచి అడ్డగోలు రేట్లకు కొనుగోలు చేసి మరీ ఇబ్బందులు పడుతుంటే సొసైటీ డైరెక్టరే ఇలా అక్రమాలకు పాల్పొడి రైతులకు దక్కాల్సిన ఎరువుల బస్తాలను అడ్డదారిలో మళ్లించుకుపోవడం ఏమిటని ప్రశ్నించారు. సొసైటీ ద్వారా తరలించిన ఎరువులను తిరిగి తన దుఖాణం ద్వారా రైతులకు అధిక రేట్లకు విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎరువుల అక్రమ తరలింపుపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు హరి ప్రసాద్, బాణోత్ బిచ్చ, అజ్మీరా శంకర్, గుగులోత్ మాన్య పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులోకి ఎక్స్‌రే



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో గత కొంత కాలంగా ఎక్స్‌రే మిషన్ మరమ్మత్తులకు గురికావడంతో రోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వివిధ ప్రమాదాలు, తదితర బాధలతో ఎక్స్‌రే కోసం వచ్చే రోగులకు ప్రయివేటు ల్యాబ్‌ను ఆశ్రయించాల్సిన దుస్థితి ఈ నేపథ్యంలో ఎక్స్‌రే మిషన్ అందుబాటులోకి వచ్చిందని వైద్యాధికారి హర్షవర్ధన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్స్‌రే మిషన్ అందుబాటులోకి ఆనందంగా ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కటొక్కటిగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో సివిక్స్ అధ్యాపకుడిని నియమించాలి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత కొంత కాలంగా సివిక్స్ అధ్యాపకుడు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి గణేష్ అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సీఈసీ చదివే విద్యార్థులకు సివిక్స్ అధ్యాపకుడు లేకపోవడం వల్ల హిస్టరీ అధ్యాపకుడితోనే సివిక్స్‌ను భోదిస్తున్నాడని ఫలితంగా విద్యార్థులకు అధ్యాపకుడికి సమస్యగా మారిందని అన్నారు. ఒకే ఉపాధ్యాయుడు రెండు సబ్జెక్టులను భోదించలేక విద్యార్థులు అర్థం చేసుకోలేక పోతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని గత సంవత్సరం సైతం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఐనా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని పాలకులు హామీ ఇచ్చి విస్మరించారని ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సాయికుమార్, సంతోష్, కీర్త, కుమార్, ప్రవళిక పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

*కారేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :* గేటు రేలకాయ పల్లి గ్రామ పంచాయితీలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని సెక్రటరీ అజ్మీర రాజు శుక్రవారం పేర్కొన్నారు. వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పలు గ్రామాల్లో ఉండ్లను పరిశీలించారు. నిల్వ ఉన్న నీరును పారబోయటమే కాకుండా దోమల వృద్దిని ఏలా నియంత్రించాలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పాత, కుండీలు, టైర్లు, గుంతల్లో నారు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు.

## వ్యవసాయ విద్యార్థుల నిరసన ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన




*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
కలకత్తాలో ట్రైనీ వైద్య విద్యార్థినిని అత్యంత పాశవికంగా అత్య, హత్యాచారం చేసిన సంఘటనను నిరశిస్తూ అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణ వీధుల్లో నిరసన ర్యాలీ చేసి స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో



అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఉమన్ సెల్ ప్రొటక్షన్ ఆధ్వర్యంలో జరిపిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన సంఘటన బాధాకరమని ఈ కిరాతకానికి పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఎం రామ్‌ప్రసాద్, మధుసూధన్‌రెడ్డి, నాగాంజలి, రెడ్డిప్రియ, రమేష్, ఝాన్సీరాణి, శిరీష, మౌనిక, శ్రావణ్ కుమార్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో విశ్వహిందు పరిషత్ ఆత్మీయ సమ్మేళనం



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం విశ్వహిందు పరిషత్ అశ్వారావుపేట ప్రఖండ ఆత్మీయ సమ్మేలనం నిర్వహించారు. విశ్వహిందు పరిషత్ ఆవిర్భవించి 60ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన ఈ సమ్మేళనంలో పలువురు పాల్గొని పలు



అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎండల లక్ష్మినారాయణ, దేవస్థానం ధర్మకర్త శివ స్వామి పాల్గొనగా సమావేశంలో జిల్లా కార్యదర్శి గడదీసి వెంకటేశ్వర్లు, గంగాధరి సీత, పేట ప్రఖండ అధ్యక్షులు కలకోటి వెంకటేశ్వరావు, జంగాల రాము, ముత్తా సుమాకర్, శ్రీమంతుల పార్వతి, కొఠారు చలపతిరావు, విశ్వ హిందు పరిషత్ అశ్వారావుపేట, దమ్మపేట మండలాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విధానాన్ని సద్వినియోగం చేసుకోండి



*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త*
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో సార్వత్రిక విద్యా విధానం పద్దతి ద్వారా ఈ విద్యా సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని స్థానిక హైస్కూల్ హెచ్ఎం పి హరిత పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి చేతుల మీదుగా ఓపెన్ స్కూల్ గోడపత్రికలను, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంనకు గాను అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి సెప్టెంబర్ 8 వరకూ అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్‌ల కోసం పూర్తి వివరాలకు 9000309028 మరియు 9491638599 నెంబర్‌లను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకయ్య, పి వీరేశ్వరావు, ప్రైవేట్ పాఠశాలల నుండి కొఠారు చలపతిరావు, జె ప్రవీణ్, పరబ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ముకుందాపురం ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం
### ఉస్మానియా యూనివర్శిటీ డాక్టర్ డిగ్రీ పొందిన కొచ్చర్ల



*దమ్మపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :*
మండలంలోని ముకుందాపురం పాఠశాల ఉపాధ్యాయుడు కొచ్చర్ల శ్రీనివాసరావు ఉస్మానియా యూనివర్శిటీ చరిత్ర విభాగం నుంఇ డాక్టర డిగ్రీ పొందారు. ఈ మేరకు రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం వెంకటేశ్వర్లు గైడ్ ఆధ్వర్యంలో ఎ బయాలజికల్ స్టడీ ఆఫ్ జలగం వెంగళరావు అనే అంశంపై పరిశోధన చేయగా హెచ్ఓడి ప్రొఫెసర్ లావణ్య, ప్రొ: ఇందిర, రమేష్, అరుణల సమక్షంలో ఆయనకు డాక్టర్ డిగ్రీని ప్రకటించారు. సత్తుపల్లి మండలం దుద్దిపూడి గ్రామంలో సామాన్య పేద కుంటుంబానికి చెందిన కొచ్చర్ల ఉపాధ్యాయుడిగా 26 ఏళ్లు చేస్తూ నిరంతర విద్యార్థిగా ఉండటం విశేషం. ఆయన సృజనాత్మక విద్యతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఉన్నతాధికారులతో కలెక్టర్, మంత్రుల చే ప్రశంసలు పొందారు. నేటికి పోటీ పరీక్షల కోసం ఉచితంగా జూమ్ క్లాస్లఉ, విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు, బోధిస్తూనే సోషల్ మీడియా ద్వారా పోటీ పరీక్షల కోసం సిద్ధపడే వారికి సమాచారం అందిస్తున్నారు. ఈ పరిశోధనకు సహకరించిన మాజీ హెచ్ఓడి ప్రొఫెసర్ అర్జునరావుకి, సహకరించిన జలగం ప్రసాదరావుకి, వెంకటరావుకి, అధికారులకు, కుటుంభీకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొచ్చర్ల శ్రీనివాసరావుకు డాక్టరేట్ రావడం పట్ల స్నేహితులు, అధ్యాపకులు, సహోద్యోగులు, విద్యార్థులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వాసవి దేవాలయంలో కుంకుమ పూజలు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:*



అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి మహిళభక్తులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురష్కరించుకొని ఆలయంలో 108 సుమంగళిలచే అష్టోత్తర కుంకుమఅర్చనలు, పూజలు, శ్రీలలితసహస్ర పారాయణం జరిపారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఏఐటియుసి మండల మూడవ మహాసభను జయప్రదం చేయండి



*దమ్మపేట రూరల్ ,ఆగస్టు 23 ప్రభాతవార్త :*
ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించనున్న ఏఐటియుసి మండల మూడవ మహాసభను జయప్రదం చేయాలని మండల ఏఐటియుసి కార్యదర్శి బెజవాడ రాము శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఏఐటియుసి అనుబంధ సంఘాల కార్మికులు, వివిద సంఘాల కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. స్థానిక మార్కెట్ యార్డు నందు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు హజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి సుంకుపాక ధర్మ, సహాయ కార్యదర్శి బత్తుల సాయి, జానీబి, నక్కా నాగమణి, పంచాయితీ కార్మికులు ప్రభాకర్, చిన్నరాజు, ముత్యాలు, బాబు, సింగ్, తదితరులు ఉన్నారు.

## మండల క్రీడలను విజయవంతం చేయండి



*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
స్కూల్ గేమ్ స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10,11, 12 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఇఓ కీసరి లక్ష్మి కోరారు.



శుక్రవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు క్రీడా ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికార ఆదేశానుసారం మండల స్థాయి మరియు జోనల్ స్థాయి క్రీడలు నిర్వహించాల్సి ఉందని ఈ నేపధ్యంలో వచ్చే నెల 10,11,12 తేదీల్లో స్థానిక వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో మండల పరిధిలోని ప్రాధమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. కావున సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ ఈ పోటీల్లో విద్యార్థులను పాల్గొనేలా చేసి మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# 75 ఏళ్లుగా సాగుతున్న సంకీర్తనలు

శ్రేష్టమైన దేవాలయంగా పేరుగాంచిన కామేపల్లి చారిత్రాత్మక శివాలయం- సంకీర్తనలతో సంతరించుకున్న ఆధ్యాత్మికత వాతావరణం

**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**
రామా నీవారము మాకేమి విచారము స్వామీ నదీభారము దాశరధీ నీదే ఆధారము అంటూ 75 ఏళ్ళుగా రామనామ సంకీర్తనలు నిర్విగ్నంగా సాగుతున్నాయి మండల కేంద్రమైన కామేపల్లిలో. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... కామేపల్లిలో వేం చేసి ఉన్న అతి పురాతనమైన శ్రీబాలత్రిపుర సుందరీ సమేత ఇష్టకామేశ్వరి స్వామి (శివాలయం) దేవాలయం నందు గత 75 ఏళ్లక్రితం సర్వజిత్ నామసంవత్సరం కార్తికశుద్ధ ఏకాదశి పర్వదిన హరేరామనామ సంకీర్తన ఏకాహంను నిర్వహించారు. గ్రామంలో కరువుకాటకాలు, దొంగలు, రజాకారుల పాలన వల్ల గ్రామం సుభిక్షంగా శాంతిసౌభాగ్యాలతో ఉండాలని భావించి గ్రామానికి చెందిన వివిధ వర్గాలవారు పురప్రముఖులైన గొట్టుపర్తి కిషన్‌రావు, సీతారామారావు, బండి రామదాసు, కేసగాని వెంకటేశ్వర్లు వంటివారు పూనుకుని గ్రామంలోని ప్రజలంతా దేవాలయంకు చేరుకుని రామనామ

సంకీర్తనలు ఏకాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతిదినం భజన కార్యక్రమాలు కూడా సాగిస్తూ నాలుగేళ్ల అనంతరం హేలంభినామ సంవత్సరంలో గ్రామస్తులంతా శివునికి సాహస్రగట్టాభిని ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామంలో శాంతి క్షామంనుండి ఉపశమనం లభించడంతో









అదేవిధమైన భక్తిభావంతో లక్షవత్ర పూజా కార్యక్రమం నిర్వహించారు. దీంతో గ్రామంతోపాటు, చుట్టుపక్కల గ్రామాలు సైతం సుభిక్షంగా సస్యశ్యామలం కావడంతో ఈ శివాలయం జిల్లాలోనే అతి శ్రేష్టమైన దేవాలయంగా పేరొందింది. అదే స్ఫూర్తితో ఆనాటి నుండి నేటి వరకు దేవాలయం ప్రతి కార్తికశుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా రామనామ సంకీనర్తనలు, యాకాహం, త్రయాహం, సప్తాహం, సప్తసప్తాహాలను నిర్వహిస్తున్నారు. నాటి పెద్దతరం నశించినప్పటికి వారి శిశ్యబృదం హరేరామనామాన్ని సంకీర్తన, భజన రూపంలో దేశవ్యాప్తం చేశారు. అవధూతేంద్ర సరస్వతీస్వామి శిష్యులు గొట్టుపర్తి శివాజీ, కేసగాని వెంకటేశ్వర్లు, కేసగాని నాగయ్య, మహంకాలి రామనర్సింహం, కోటగిరి రాము, ఆంగోత్ రమేష్, బైరోజు శ్రీనివాసచారి, నాగుబండి హనుమంతరావు, పెరుగు సైదులు వంటి ప్రముఖులచే నిరంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాగుతున్నాయి. సంకీర్తనలు గణపతి పూజతో ప్రారంభించి మంగళహారంతో మంగళవ్యాసనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. నాటినుండి నేటివరకు పెద్దల స్ఫూర్తి, గ్రామ సుభిక్షాన్నిదృష్టిలోపెట్టుకుని హరే రామనామ రామరామ హరెహరె, హరెకృష్ణ హరెకృష్ణ, కృష్ణకృష్ణ హరెహరె నామాన్ని గ్రామంతోపాటు దేశవ్యాప్తంగా సంకీర్తనచేస్తూ నిర్విగ్నంగా భజన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా గొట్టుపర్తి శివాజి నేతృత్వంలో ఆధాత్మిక భజన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు, ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటుంది. ఈ

కార్యక్రమంలో మేకల నాగేశ్వరరావు, గంటా సాంబశివరావు, సంపత్, ఐలయ్య, సాయి, రఘు, పేరసాని సందీప్, పొరుండ్ల నరసింహారావు, గాదె సత్యనారాయణ, మహంకాళి వినయ్, బొమ్మగాని భాగ్యమ్మ, పిచ్చమ్మ, గండు

భద్రమ్మ, బంధం రాజ్యలక్ష్మి, నాగటి తిరపమ్మ, గొట్టుపర్తి ఉషా తదితరులు పాల్గొన్నారు. ఏది ఏమైనా మారుమూల ఏజెన్సీ గ్రామంలో గ్రామస్తులు ఐఖ్యంగా భక్తబృందం ఆధ్వర్యంలో గత 75యేళ్ళుగా నిర్విగ్నంగా హరెరామనామ సంకీర్తనలను నిర్వహిస్తూ భక్తిభావాన్ని చాటిచెపుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని పంచుతూ గ్రామ స్థాయి నుంచి దేశస్థాయి వరకు పేరుగడించడం సర్వత్రా విశేషం. అవధూతేంద్ర భక్తమండలికన్వీనర్ గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలో సంకీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి, ముఖ్యంగా శివాలయానికి దేశవ్యాప్తంగా గుర్తింపును తీసుకురావడం విశేషం. ఈ విషయంలో వారు చూపుతున్న కృషి, పట్టుదలను గ్రామస్తులు, భక్తుల చొరవను ప్రతిఒక్కరూ కొనియాడుతున్నారు.

కామేపల్లి అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో ఉజ్జయిని మధ్యప్రదేశ్‌లో సప్తాహం, సామూహిక భజనలు: కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని మహాంకాళి దేవాలయంలో హరేరామ నామ సప్తాహం నిర్వహిస్తున్నారు. భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ నేతృత్వంలో సుమారు 60 మందికి పైగా భక్తులు తరలివెళ్లి ఉజ్జయినిలోని మహాకాళేశ్వరాలయంలో ఏడు రోజుల పాటు సప్త కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయోధ్య మధురమాయ కాళీ కాంచి అవంతికపురి ద్వారవతి చేయవా సప్త అయితేమోక్షదాయక భారతదేశంలోని ఏడు పుణ్యక్షేత్రాలలో భక్త మండలి ఆధ్వర్యంలో ఒక్కొక్క చోట ఏడు రోజుల పాటు భగవన్నామ సంకీర్తన చేసేందుకు సంకల్పించారు. దానిలో భాగంగా నాలుగు పుణ్యక్షేత్రాలు పూర్తిచేసుకుని ఐదవ పుణ్యక్షేత్రమైన మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలోని మహాకాళేశ్వరాలయంలో సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సుమారు 60 మందికి పైగా భక్తులతో సంకీర్తన చేయటం గొప్ప విశేషం. ప్రతి రోజు రామాయణ భారత భాగవత విశేషాలు, ప్రవచనాలు, హనుమాన్ చాలీషా పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మహాత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జి. శివాజీకి భక్తులు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ తోపాటు సాయికుమార్, ప్రముఖ ప్రవచనకర్త రామానుజదాస్, సర్వలక్ష్మి, వనం సూర్యప్రకాష్, నాగపణి, కేసగాని నాగయ్య, భాగ్యమ్మ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె వైద్యం

**కారేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో పల్లె దవాఖానాల్లో వైద్య సేవలు పడకేశాయి. ప్రతి ఏటా సీజనల్‌గా వచ్చే వ్యాధుల భారిన పడుతున్న ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారడమే కాకుండా ప్రజలకు సకాలంలో వైద్యం అందక ప్రైవేట్ అస్పత్రులను ఆశ్రయిస్తూ ప్రాణాలు దక్కించుకునేందుకు అప్పులు చేసి రూ. లక్షలు ఖర్చు చేస్తున్నారు. సింగరేణి మండలంలో పల్లె దవాఖానాల్లో పర్యవేఖణ పూర్తిగా కొరవడినట్టు తెలుస్తుంది. మండలంలోని పలు పల్లె దవాఖానాల్లో సమయపాలన పాటించడం లేదనేది స్పష్టమవుతుంది. ఉదయం 9 నుండి సాయంత్రం 4గంటల వరకు పనిచేయాల్సి ఉంటుందని నిబంధనలు తెలుపుతున్న ఆచర ణలో మాత్రం శూన్యంలో కొన్ని దవాఖానాలను పరిశీలిస్తే అర్ధమవుతుంది. పలు పెల్ల దవాఖా నాల్లో ఆయాలపైనే వైద్యం భారం వేసి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా స్పష్టమవుతుంది. ఇటీవల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రభుత్వం రూ. లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాల పరిస్థితి విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టోచ్చినట్లుగా తెలుస్తుంది. చీమలపాడు పల్లె దవాఖాన పరిస్థితి అద్వాన్నంగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న కళ్యాణి 2రోజులుగా సెలవుపై ఉండగా ఇద్దరు ఏఎన్ఎం విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆశా కార్యకర్త మాత్రమే బుధవారం మధ్యాహ్నం సమయంలో పల్లె దవాఖానాలో విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ పనిచేసే ఏఎన్ఎం బిల్లులు ఇవ్వడానికి సీతారాంపురం వెళ్ళినట్లు ఆయా తెలిపారు. వాస్తవానికి గ్రామాల్లో విషజ్వరాలు ప్రభావం తీవ్రంగా ఉన్న క్రమంలో సంబంధిత సిబ్బంది విధులు నిర్వహణలో నిర్లక్ష్యం చూపించడం సరికాదని స్దానికులు భావిస్తున్నారు. పల్లె దవాఖానాలలో సమయపాలన వైద్య సిబ్బంది పాటించేలా మండల వైద్యశాఖ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎస్సై జి సూరజ్‌ను కలిసిన జర్నలిస్టులు



**కొణిజర్ల, ,ఆగస్టు 23, ప్రభాతవార్త :**
కొణిజర్ల ఎస్సైగా జి సూరజ్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల పరిధిలోని పలు పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి, పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపి మండల పరిధిలో గల ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా తక్షణమే స్పందించి డయల్ 100నెంబర్‌కు ఫోన్ చేసి పోలీస్ వారి సాయం పొందుకోవాలని కోరారు. ఎస్సైను కలిసిన వారిలో వార్త ప్రతిక విలేఖరి నాగేశ్వరరావు, సామాజిక తెలంగాణ పత్రిక విలేఖరి రవికుమార్, టీ మీడియా విలేఖరి రాము పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలి: ఎంఈవో కృష్ణయ్య

-సెప్టెంబర్ 10 నుంచి మండల, జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణజంచాలని ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని ఎంఈవో పెండకట్ల కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఇల్లెందులోని కార్యాలయ సమావేశ మందిరంలో ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల ప్రభుత్వ, ప్రయివేటు ప్రధానోపాధ్యాయులతో, ప్రభుత్వ ఎల్‌బి, టీడబ్ల్యూ, పీడీలతో సమావేశాన్ని నిర్వహించారు. అందులో బాగంగా మూడు మండలాలకు సంబందించిన సెప్టెంబర్ 10, 11వ తేదీలలో మండల స్థాయి, 19, 20వ తేదీలలో జోనల్ స్థాయి క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలను ఇల్లెందు జేకే సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తామని తెలిపారు. అండర్ 14 క్రీడలలో పాల్గొనేందుకు బాలురు, బాలికలు 01.01.2011, అండర్-17క్రీడలకు 01.01.2008 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు. మండల, జోనల్ స్థాయిలో జరిగే క్రీడలకు విద్యార్థిని, విద్యార్థులు సమాయత్తవం కావాలిని తెలిపారు.

# అప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు...?

- శరతులు లేకుండా రుణమాఫీ చేయాలి- రుణమాఫీ కాలయాపన చేయడం కోసం దరఖాస్తులు స్వీకరణ

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరులో రైతుల ధర్నా

*కల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రునమాఫీలో విధించడం వలన 70 శాతం రైతులకు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడింది అని, ఎలాంటి శరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. శరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహని నకలు మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు అకౌంటులో జమ చేయాలని, బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి, వ్యవసాయ అధికారి రూపకి



వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల తహశీల్దార్‌ని కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రైతు ఋణమాఫీ ఖమ్మం జిల్లాలో 30 శాతం రైతులకు మాత్రమే ఇప్పటి వరకు జరిగిందని, మూడు లక్షల డెబ్బై ఒక వేల మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే కేవలం ఒక లక్షా పదిహేను వేల మంది రైతులకు మూడు విడతల్లో కలిపి రుణమాఫీ జరిగిందని, మిగతా రెండు లక్షల 56 వేల మంది రైతులు చేతుల్లో పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకాలు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజుకో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారన్నారు. వ్యవసాయశాఖ 31 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి బ్యాంకుల్లో అప్పు ఉన్న ప్రతి రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పహణి నకలు, మీ పహణి ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సామినేని హనుమయ్య, ముదిగొండ అంజయ్య, మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, పోట్రు రవి, కొమ్మినేని సర్వేశ్వరరావు, తోడేటి రామకృష్ణ, రావూరి వెంకటేశ్వరరావు, మండేపూడి నాసరయ్య, కృష్ణయ్య, దోమతొట్టి పుల్లయ్య, నాయుడు చందర్‌రావు, మోదుగు వెంకయ్య, ముంతా మాధవరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# దేశ విదేశాల్లో స్థిరపడుతున్న సాయి స్ఫూర్తి విద్యార్థులు

## నూతన భవనాలకు భూమి పూజ చేసిన ఎంపి ఓరియంటేషన్ డే ప్రోగ్రాంలో ఎంపి పార్థసారథిరెడ్డి

*సత్తుపల్లి, ఆగస్టు 23,ప్రభాతవార్త:*

సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు భారతదేశంలోనూ, విదేశాల్లోనూ అనేక ప్రఖ్యాత సంస్థల్లో స్థిరపడుతున్నారని తెలియజేయడానికి చాలా సంతోషంగా ఉందని ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ కంపెనీ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి అన్నారు. సత్తుపల్లి మండలం గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియెంటేషన్ డే ప్రోగ్రాం అండ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం నుండి నూతనంగా ప్రవేశపెట్టిన హెటిరో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసుటికల్ సైన్సెస్ బి ఫార్మసీ కళాశాల నూతన భవనాలకు భూమి పూజ చేయడంతోపాటు నైపుణ్య స్కిల్ డవలప్మెంట్ సెంటర్‌ను ఆయన




ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాయి స్ఫూర్తి క్యాంపస్ ప్రతి విద్యార్థికి అపరిమితమైన అవకాశాన్ని అందిస్తుందని నేను పూర్తిగా విశ్వశిస్తున్నాన్నని అన్నారు. ప్రతిభను గుర్తించడం మరియ ప్రసంశించడం కోసం మా కళాశాల ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకుంటుందని ఆయన అన్నారు. మీ జీవితంలో అత్యంత ఉత్తేజకరమైన సంవత్సరాలుగా ఈ నాలుగు సంవత్సరాలు ఉండాలని సంతోషంగా మరియు విద్యా పరంగా నెరవేరిన ప్రమాణాలను కళాశాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని విద్యార్థులను పార్థసారథిరెడ్డి కోరారు. ముఖ్యఅతిధిగా హాజరైన వైస్ చాన్సలర్ ఎంఎన్ఆర్ యూనివర్సిటి, ఎక్స్ అఫిసియో మెంబర్ హైదరాబాదు పొఫెసర్ డా. ఎం. అంజిరెడ్డి మాట్లాడుతూ జ్ఞానంతో మిమ్ముల్ని మీరు ఆయుదంగా చేసుకోండి ఇదే మీకు రేపు గొప్ప వరం అవుతుందని అన్నారు. విద్య అనేది నేర్చుకోవడం విద్య అధ్యాపకుల పర్యవేక్షణలో జరుగుతుందని మీ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు



తెలియజేయడానికి ఎంతోసంతోషంగా ఉందని ఆయన అన్నారు. నాణ్యమైన మౌలిక సదుపాయాలు, విద్యా వనరుల కల్పనలలో మీ కళాశాల వారు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఈ సందదర్భంగా అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టి బండి అన్విద, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ మా కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులందరికీ అభినందనలనీ, మీ కృషి మరియు అంకిత భావాన్ని గర్విస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్న కుమారి, సైన్స్ అండ్ హ్యూమనిటిస్ విభాగాధిపతి డా. ఎస్.కె. మీరాసాహెబ్, కళాశాల పరీక్షల విభాగాధిపతి, డా. పాముల శేఖర్‌బాబు, అన్నిబ్రాంచ్‌ల విభాగాధిపతులు, డిప్లొమో డీన్ టి. రాంబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# .దారాంత్ రాందాస్‌కు కాంగ్రెస్ నాయకులు నివాళి

*కారేపల్లి, ఆగస్టు 23,, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ కుమారి తండ్రి దారావతన రాందాస్ శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, మృతుడి కటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా కొంత ర్థిక సహాయం అందించారు. మండల కాంగ్రెస్ నాయకులు



దారావత్ రాందాస్ భౌతికఖాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, మేదరి వీరప్రతాప్ (టోనీ) దారావత్ వినోద్‌నాయక్, షేక్ మజీద్‌పాషా (పేరు), సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, బోడ సెత్రామ్, బోడ రవి, బోడ బస్సీలాల్, బోడ మంగీలాల్, బోడ భద్రునాయక్, పచ్చిపాల ఆకాష్, దాసరి నరేష్, ధరమ్‌సోత్ నాగు నివాళులర్పించారు.




## సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ




*తల్లాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం మల్లారం స్కూల్ నందు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సులు, స్కేళ్ళు, పలకలు వితరణ చేశారు. దాసరి శ్రీనివాసరావు, మూలకుండ్ల నాగేశ్వరరావు సంయుక్తంగా స్పాన్సర్స్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి కటికి వెంకటేశ్వరరావు, నంబూరు కనకదుర్గా ప్రసాద్, తోట శ్రీనివాసరావు, తోట మురళి, హెచ్ఎం ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతలతో పలు మండలాలకు తీరని అన్యాయం

*కారేపలి, ప్రభాతవార్త :*



సీతారామ ఎత్తిపోతల పథకంతో అనేక మండలాలకు నీరు వచ్చి పుష్కలంగా పంటలు పండే పరిస్థితి ఉన్న సమయంలో ఈ జిల్లా మంత్రులు ఆ నీటిని సత్తుపల్లి మండలాలకే తరలించడం పట్ల పలు మండలాలకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు జడల వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన జలగం వెంగళరావు చేసిన తప్పిదాన్నే ప్రస్తుత రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలు ఈ ప్రాంతానికి త్రాగునీరు, సాగునీరు లేకుండా తీవ్ర అన్యాయానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ పలు మండలాలను కలుపుతూ రూపొందించి పాలేరు రిజర్వాయర్‌లలో కలపాల్సిన నీటిని వీరు కావాలనే సత్తుపల్లి వైపు 3వ పంట కోసం దారి మళ్ళించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సత్తుపల్లి ప్రాంత ప్రజలు ఒడ్లు పండిస్తే ఈ ప్రాంత ప్రజలు గడ్డి పండిస్తున్నారా... అని ఆయన ప్రశ్నించారు. ప్రధానంగా కారేపల్లి, కామేపల్లి, టేకులపల్లి, ఇల్లందు, బాయ్యారం, గార్ల, రఘునాథపాలెం వంటి మండలాలకు తీవ్ర అన్యాయానికి పాల్పడ్డారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత రైతాంగం మేల్కోని సీతారామ ఎత్తిపోతల పథకం సాధన కోసం కృషి చేయాలని జడల కోరారు.

## అధిక ధరలను నియంత్రించాలని ఎక్సైజ్ సీఐకు వినతి

*కారేపల్లి, ఆగస్టు 23,, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలంలో వైన్స్ షాపులలో మద్యం ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని, ఆ ధరలను నియంత్రించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఎక్సైజ్ సీఐ కే ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. కారేపల్లిలోని 4వైన్ షాపులు సిండికేట్‌గా మారి, బీనామీ పేర్లతో నడిపిస్తున్నారన్నారు. క్వార్టర్ బాటిల్‌కు ఎమ్మార్పీ కన్నా రూ. 20లు అదనంగా బెల్ట్ షాపులలో విక్రయిస్తున్నారని, మధ్యాన్ని అధిక ధరలకు విక్రయించకుండా చూడాలని, ఆ షాపుల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వార ఎక్సైజ్ సీఐను కోరారు. ఈ సందర్భంగా ఏహెచ్‌పిఎస్ తుడుందెబ్బ జిల్లా అద్యక్షుడు పూనెం శివరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్, మండల అద్యక్షుడు ఎదలపల్లి శ్రీనివాస్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న జాలే శ్రీను



**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**
బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలు...కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామ శివారు గొత్తికోయ గుంపు కుటుంబాలకు చెందిన వారు గ్రామానికి 6కిలో మీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో 25సంవత్సరాలు నుంచి జీవనం సాగిస్తున్నారు. మాడవి సమ్మయ్య నర్సమ్మ కుమారుడు శివయ్య అనారోగ్యానికి గురి కావడంతో రక్తం అత్యవసరం కావడంతో ఈ విషయం తెలిసిన వెంటనే మద్దులపల్లికి చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని శుక్రవారం చాటుకున్నారు. అనంతరం శ్రీను యాదవ్ మాట్లాడుతూ.... గుట్ట మీద ఉన్న ఆదివాసుల ఆరోగ్యం కొరకు తరచూ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. రక్తదానం సామాజిక బాధ్యత అన్నారు. ప్రాణపాయ స్ధితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి 3నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వల్ల గుండెపోటు, క్యాన్సర్, కొలస్ట్రాలు, రక్తపోటు బారిన పడకుండా ఉండవచ్చున్నారు. కాగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న జాలే శ్రీను యాదవ్ ను గుంపు వాసులుతోపాటు గ్రామస్తులు, రాజకీయపక్షాల శ్రేణులు అభినందించారు.

### బీజేపీ పార్టీ సభ్యత్వ కమిటీని ప్రకటించిన కేవీ రంగాకిరణ్

**కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**



బీజేపీ రాష్ట్ర పార్టీ సూచన మేరకు జిల్లా బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కమిటీ వెయడం జరిగింది. సభ్యత్వ నమోదు కమిటీలో జిల్లా కన్వీనర్‌గా పొనిశెట్టి వెంకటేశ్వర్లు (పాల్వంచ), జాయింట్ కన్వీనర్లుగా కొలికపోగు ముసలయ్య (దమ్మపేట), తాటిపాముల ఐలయ్య (మొండికుంట), భైరి నిర్మలాదేవి (కొత్తగూడెం)ను నియమించడం జరిగింది. బీజేపీ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వచ్చేనెల 1వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మొదటి విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం, అక్టోబర్ 1 నుంచి 25వ తేదీ వరకు రెండో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, అదే విధంగా సభ్యత్వ నమోదు జిల్లా సమావేశం ఈ నెల 25వ తేదీన కొత్తగూడెం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని చెప్పారు. ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా హాజరవుతారని, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ కన్వీనర్లు, జిల్లాలోని రాష్ట్ర నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎడ్యుకేషన్ జీఎంను బర్తరఫ్ చేయాలి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**
సింగరేణి జీఎం ఎడ్యుకేషన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని, సింగరేణి విద్యా సంస్థల్లో మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఎండీ బలరాంను కలిసి వినతి పత్రం అందించారు. శుక్రవారం సింగరేణి హైస్కూల్‌లో తెలుగు టీచర్ వేణు తమను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినులు అని కూడా చూడకుండా తగలరాని చోట తగులుతూ ఎక్కడపడితే అక్కడ గిల్లుతున్నాడని వేదింపులు ఎక్కువయ్యాయని హెచ్ఎంకి, ఉన్నతాధికారులకు చెప్పినా ఇంత వరకు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. ఇలాంటి కీచక ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే దీనిపై యాక్షన్ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి




**ముదిగొండ ఆగష్టు 23, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ఏయంవో రవికుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పూర్తి స్థాయిలో పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధ్యాయుల హాజరు కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందేలా చూడాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలకుసంబంధించిన సమస్యలు తెలియజేయాలని ఏయంవో తెలాపారు. సమావేశంలో ఎంఈవో శ్యాంసన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాలకు ఆట కటిస్తాం - సీఐ వడ్డేపల్లి మురళి

**ముదిగొండ ఆగష్టు 23, ప్రభాతవార్త :**



ఇసుక అక్రమ రవాణాకు నిరంతరం నిఘాపెడతామని సిఐ వడేపల్లి మురళి హెచ్చరించారు. శుక్రవారం మండలంలో ఆక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో పోలీసులు నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఎవరూ అక్రమంగా ఇసుక రవాణా చేయవద్దని వాహనాలు పట్టుబడితే సీజ్ చేస్తామని వారి ఆట కట్టిస్తామని అన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజుల వ్యవధిలోనే ఇసుక అక్రమార్కులపై కొరడా ఝుళిపించిన తీరుపై మండల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా విధులు చేపట్టిన అనంతకాలంలోనే ఇసుక మాఫియా పై దృష్టి కేంద్రీకరించడం పట్ల అక్రమార్కులగుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయి. తన విధి నిర్వహణలో ఇసుక వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు.

## ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్ల సర్వే నిర్వహించాలి



**ముదిగొండ ఆగష్టు 23, ప్రభాతవార్త :**
మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితా సర్వే నిర్వహించాలని తహశీల్దిర్ కరుణాకర్‌రెడ్డి బియల్‌వో లకు సూచించారు. కార్యాలయంలో ఓటరు కార్డుల సవరణపై బియల్‌వోలకు సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ఓటర్ కార్డులల్లో తప్పులను సవరణ చేయడానికి అవసరమైన దృవపత్రాలను వారినుంచి స్వీకరించాలన్నారు. ప్రతి ఇంటికి బియల్‌వోలు ఓలర్లు సవరణ కోసం వస్తుంన్నందున గ్రామాల్లో ప్రజలు ఓటర్లు వారికి సహకరించి సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

## టీం ఇండియా ఇండియన్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా 'చిప్పా'

**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:**
టీం ఇండియా ఐహెచ్ఆర్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా కొత్తగూడెంకు చెందిన సామాజిక సేవకుడు చిప్పా రాంప్రసాద్ నియమితులయ్యారు. రాంప్రసాద్‌ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ రారియన్ సుష్మా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కొత్తగూడెం పట్టణంలోని ఆర్గనైజేషన్ జిల్లా కార్యాలయంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు షెబాష్టియన్ వీణా ద్వారా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన జాతీయ కౌన్సిల్ చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల సంరక్షణ కోసం, సమాజ హితం కోసం ఆర్గనైజేసన్ తరపున బాధిత ప్రజలకు అందుబాటులో ఉండి వారి



సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ప్రజలు తమ సమస్యలను 9866791323 నంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్ ద్వారా కూడా నీ తెలియజేయాలని కోరారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## షరతులు లేకుండా రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**
ఎటువంటి షరతులు లేకుండా రైతులు అందరికి రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నేలకొండపల్లి నందు ధర్నా, రాస్తారోకో, ప్రదర్శన నిర్వహించారు. స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వారు నినాధాలు చేస్తూ ధర్నా, రాస్తారోకో ఆంధోళన నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని, అందరికి రుణమాఫీ చేస్తామని దేవుళ్ళ పైన ఒట్టుపెట్టుకన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పాడని, రైతుల ఐక్యత వర్ధిల్లాలి, రైతు రుణమాఫీ కొందరికి కాదు, అందరికి అంటూ వారు నినాధాలు చేస్తూ ఆంధోళన చేసారు. అనంతరం పిఎస్సార్ సెంటర్ నుంచి మండల వ్యవసాయశాఖ కార్యాలయం వరకు వారు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం, వ్యవసాయశాఖ అధికారికి వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, బెల్లం లక్ష్మీ, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, శీలం అప్పారావు, సిరికొం నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, మారుతి కొండలరావు, రాసాల నవీన్, ఇంటూరి అశోక్, మంకెనపల్లి నర్సింహరావు, నెల్లూరి నాగేశ్వరరావు, మండల టిడిపి కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, మండల టిడిపి నాయకులు తీగ వెంకటేశ్వర్లు, నూతక్కి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్

**నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**
ఈ నెల 24వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్‌శాఖ ఏఇ కే.రామారావు శుక్రవారం స్ధానిక విలేకరులకు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించడం తదితర పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# పశుగణనను పకడ్బందీగా చేపట్టాలి



అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



ఖమ్మం,ఆగస్టు 23, ప్రభాతవార్త: జిల్లాలో పశుగణనను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. 21వ జాతీయ పశుగణనను పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన 1 సెప్టెంబర్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 589 గ్రామ పంచాయితీలలో, 4 పట్టణ ప్రాంతాలు కలిపి మొత్తం 999 ఆవాస ప్రాంతాల్లో సమగ్ర పశుగణన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను 380 రెవెన్యూ గ్రామాలకు 150 మంది ఎన్యుమరేటర్లు, 40మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు ఆయన అన్నారు. పశుగణన ఎంతో కీలకమైనదని, సమన్వయంతో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి, డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయాలన్నారు. పశువుల గణన సరైన ప్రణాళిక, పశు సంక్షేమ కార్యక్రమాలను రూపొందించడానికి ఈ రంగంలో మరింత అభివృద్ధిని సాధించడానికి ఈ ప్రధాన సమాచారం మూలమని అన్నారు. దీని వలన పూర్తిస్థాయిలో వ్యాధి నిరోధక టీకాలు, పశువులకు సంబంధించిన మందులు ప్రభుత్వం సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే పాడి రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వానికి ఖచ్చితమైన అవగాహన కల్గుతుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని పశుగణన ప్రక్రియ సమర్థవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డా.బి.వేణుమనోహరరావు మాట్లాడుతూ చివరి పశుగణన అంటే 20వ పశుగణన 2019లో నిర్వహించినట్లు, వచ్చే సెప్టెంబర్ నుండి 21వ పశుగణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు, ఇతర పశువుల వివరాలను సేకరిస్తారని తెలిపారు. పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డా.సుబ్బారావు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డేటా సేకరణ, పశుజాతులు, గణనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, డా.రాధాకిషన్, డా.శ్రీరమణి, డా.అరుణ, డా.రాజు, పశువైద్యులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక శక్తుల సమాచారం అందించాలి

**- మహిళలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి**

**- మణుగూరు ఆటోడ్రైవర్ల అవగాహన సదస్సులో డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :



అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందజేయాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్క ఆటోడ్రైవరు ట్రాఫిక్ నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. సమాజం బాగుండాలంటే అందరూ తమవంతు పాత్ర పోషించాలని అన్నారు. ప్రతిఒక్క ఆటోడ్రైవరు క్రమశిక్షణతో ఉండాలని, రోడ్లపై ఆటోలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలు సీరియల్ పెట్టుకోవాలని, ఆటోలో ప్రయాణించే మహిళలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. తొలుత పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యవంతమైన సేవలే లక్ష్యం కావాలి

**- మణుగూరు ఏరియా పెన్షన్ అదాలత్‌లో జీఎం దుర్గం రామచందర్**




మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 : సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన మాజీ సింగరేణి ఉద్యోగులకు సౌకర్యవం తమైన సేవలు అందించడమే సింగరేణి భవిష్యనిధి కార్యాలయ సిబ్బంది లక్ష్యం కావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు సీఎంపీఎఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాజీ సింగరేణీయుల సీఎంపీఎఫ్ సమస్య పరిష్కారానికి యాజమాన్యం తమవంతు సహకా రాన్ని అందిస్తుం దన్నారు. ప్రతినెలా పెన్షన్ కోసం ఎదురుచూసే లబ్ధిదా రులకు మెరుగైన సేవలు అందించడం కోసం పెన్షన్ అదాలత్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం సీఎంపీఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ మాట్లాడుతూ సీఎం పీఎఫ్ లబ్ధిదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఆన్‌లైన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని అందుకు అవసరమైన చర్యలు చేపడతామ న్నారు. పెన్షనర్లకు సౌలభ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని, సెల్‌ఫోన్ ద్వారా కూడా సమస్యను వివరించినప్పుడు పెన్షన్ లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. తొలుత 2020-21, 2021-22 రెండు సంవత్సరాల సీఎంపీఎఫ్ ఆడిట్‌స్లిప్పులు, 2022-23 ఆడిట్ సీట్లు, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, సీఎంపీఎఫ్ అధికారి చిరంజీవి, డీవైపీఎం అవి నాష్, పర్సనల్ ఆఫీ సర్ సింగు శ్రీని వాస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, వై.రాంగోపాల్, ఐటీప్రోగ్రామర్ సురేష్, సీఎంపీఎఫ్ సిబ్బంది సీతారాం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హిడ్మా బెటాలియన్‌కు చెందిన ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

**-ఒక్కొక్కరి తలపై రూ.8లక్షలు రివార్డు**



చర్ల, ప్రభాతవార్త : మావోయిస్టు అగ్రనేత హిడ్మా బెటాలియన్ నెంబర్ వన్‌కు చెందిన ఇద్దరు నక్సలైట్లు ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన సుక్మా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ముందు లొంగిపోయారు. ఒక్కొక్కరి తలపై రూ.8లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. వీరు మడకం ముయా, మడకం సన్నలుగా గుర్తించారు. మడకం ముయా పీఎల్‌జీఏ బెటాలియన్1లో కంపెనీ నెంబర్2లోని ప్లాటూన్ నెంబర్ 2 సెక్షన్ బీలో పార్టీ సభ్యుడు, కాగా మడ్కం సన్న అదే బెటాలియన్‌లోని ప్లాటూన్ నెంబర్ 3లో సెక్షన్ బీ పార్టీ సభ్యుడని పోలీసులు వివరించారు. వీరు వీరి ఆయుధాలను పోలీసుల ముందు వదిలి జనజీవన స్రవంతిలో కలుస్తామని కోరగా, పోలీసుల నుంచి వీరికి నగదు బహుమతి, పలు సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలియజేశారు.


# విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

**అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత**

**ఖమ్మం జిల్లా :** కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,

**భద్రాద్రి కొత్తగూడెం :** సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364